

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

బుధవారం 26-08-2026 పేజీలు : 16


# ఘనంగా

## కందనూలు ఇదమ్మ పోచమ్మకు బోనాల ఆరగింపు

### ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

నాగర్‌కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఆగస్టు 25 జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈదమ్మ--పోచమ్మ బోనాల పండుగలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా జీవించే విధంగా అమ్మవారి దీవెనలు ఉండాలని ఆయన కోరారు. అదేవిధంగాపట్టణ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర , వైస్ చైర్మన్ బాదం రమేష్ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసిన ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, బ్యాడ్మింటన్ క్రీడాకారులు గాయత్రి గోపీచంద్, త్రిసా జాలీ.

ఇటీవల బ్యాడ్మింటన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్ మహిళల డబుల్స్‌లో కాంస్య పతకం (దీతీశీఅఓవ వీవఝుశ్రీ) సాధించిన గాయత్రి గోపీచంద్, త్రిసా జాలీ

ఇద్దరు ప్లేయర్లను అభినందించిన ముఖ్యమంత్రి

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, మాజీ బ్యాడ్మింటన్ ప్లేయర్ పి.వి.వి. లక్ష్మి

## నిజామాబాద్ చేరుకున్న గవర్నర్



నిజామాబాద్ ఆగస్టు25 :(విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ నగరానికి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ సి.శివ్ ప్రతాప్ శుక్లా ఉదయం 10.30 గంటలకు హెలికాప్టర్ ద్వారా నిజామాబాద్ కు చేరుకున్నారు. ఆయన వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్ హాజరయ్యారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని హెలిప్యాడ్ వద్ద గవర్నర్ కు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పైడి రాకేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ట్రైనీ కలెక్టర్ సురేష్ తదితరులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అక్కడి నుండి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ కాన్వాయ్ ద్వారా గవర్నర్ రోడ్లు భవనాల శాఖ అతిథి గృహానికి చేరుకోగా, పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.



# 'మిలాద్ ఉన్ నబీ' పండుగ శుభాకాంక్షలు

## -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

'మిలాద్ ఉన్ నబీ' పండుగ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముస్లిం సోదర, సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకునే ఈ పవిత్ర దినం ముస్లింలకు ఎంతో విశిష్టమైనదని పేర్కొన్నారు. ప్రవక్త మహ్మద్ బోధించిన శాంతి, ప్రేమ, సోదరభావం, కరుణ, మానవత్వం, ధర్మబద్ధమైన జీవన విధానం సమాజానికి ఎల్లప్పుడూ ఆదర్శప్రాయమని ముఖ్యమంత్రి అన్నారు. ఆయన సందేశాలు ప్రపంచ శాంతి, సామరస్యానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి ప్రజా పాలనలో తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని సీఎం స్పష్టం చేశారు. ముస్లింల సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల అభ్యున్నతికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. మిలాద్ ఉన్ నబీ ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభ్రాతృత్వాన్ని నింపాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## బంగారు పుస్తెలతాడు చోరీ

### - నిందితుడు అరెస్ట్ ఆభరణం స్వాధీనం



సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర ఆగస్టు 25: వృద్ధురాలి ఇంట్లోకి చొరబడి ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును లాక్కెళ్లిన కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు మెదక్ టౌన్ ఇన్‌స్పెక్టర్ మహేష్ తెలిపారు

8 లో...



## 'చేయూత' పెన్షన్‌కి దరఖాస్తు చేసుకోవాలి

- ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు అమ్రాడి రాజు



సదాశివపేట : విజన్ ఆంధ్ర : రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న చేయూత పెన్షన్ కి అర్హత ఉండి ఇప్పటివరకు పెన్షన్ పొందని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు అమ్రాడి రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వితంతువులు, ఒంటరి మహిళలు వివాహం కాని ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు తదితర అర్హులైన వర్గాలకు చెందిన వారు ఇప్పటివరకు చేయూత పెన్షన్కు దరఖాస్తు చేసుకోకపోతే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని అమ్రాడి రాజు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గుండ్లమాచునూర్ గ్రామంలో పచ్చదనం పరిమళించాలి సర్పంచ్ శ్రీహరి



విజన్ ఆంధ్ర హత్నూర : మన నేలను గాలిని వర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని గుండమాచునూర్ సర్పంచ్ శ్రీహరి అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాంగ చేపట్టిన హరితోత్సవం కార్యక్రమంలో మంగళవారం నాడు గుండ్ల మాచ్నూర్ గ్రామంలోప్రతి ఒక్కరు భాగ్యసాలంలై మొక్కలు నాటాలని ఆయన తెలిపారు ఒక్క మొక్క భావితరాలకు అందించే గొప్ప కానుకగా భావించాలని ఆయన అన్నారు ఈ మొక్కల వలన ప్రజలు ప్రాణాలకు మూలధరమని పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టాలంటే ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు కనీసం ఒక మొక్క నైనా నాటి దాని కంటికి రెప్పలా కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీహరి ఉప సర్పంచ్ శంకర్ గ్రామ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ వార్డు సభ్యులు మద్రాస్ సంతోష్ బాబు రమేష్ అసిస్టెంట్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదికలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి రోహిణి

సిర్గాపూర్ విజన్ ఆంధ్రా ఆగస్టు 25 : సిర్గాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మంగళవారం ఐదో విడత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి రోహిణి హాజరై సామాజిక తనిఖీ వివరాలను పరిశీలించారు.అనంతరం కార్యాలయ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా అధికారులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని మండల ప్రత్యేక అధికారి రోహిణి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, సహాయ నిధా అధికారి, ఎంపీడీఓ ఆండాలమ్మ, మండల విద్యాధికారి శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి బ్రహ్మ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# చినుకు పడితే చిత్తడే....

## తొర్రూర్ బస్టాండ్

- ప్రయాణికుల బాధలు పట్టించుకోని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ
- షాపింగ్ సముదాయల పై నెలకు మూడు లక్షల ఆదాయం.
- సౌకర్యాలు శూన్యం
- మున్సిపల్ ,చైర్మన్,కమిషనర్ లన్న ప్రయాణికుల పై కనక రించండి.





తొర్రూరు ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర) : తొర్రూర్ బస్టాండ్లో చినుకు పడితే చిత్తడే. బస్టాండ్ ఆవరణ జలాశయాన్ని తలపిస్తుంది. సుమారు తొర్రూర్ బస్టాండ్‌కు రోజుకు150 నుండి 200 బస్సుల వరకు వస్తు,పోతూ ఉంటాయి. బస్టాండ్ లో ప్రయాణికులు తిరగాలంటే వచ్చి పోయే బస్సులకు ప్రయాణికులు వేసుకున్న తెల్లని దుస్తులపై బురద మరకలు పడి ప్రయాణం చేయాలంటే తొర్రూర్ బస్టాండ్ కు రావాలంటే అసహ్యంగా ఉందని ప్రయాణికులు తెలిపినారు. కార్గో సేవలు బస్టాండ్ ఆవరణలో ఉండటం వలన ప్రయాణికులు, తెచ్చే, వస్తువులు బురదమయంగా మారుతున్నాయి. సుమారు రోజుకు 10000పై చిలుకు మంది ప్రయాణించే తొర్రూర్ బస్టాండ్ బురద మయంగా ఉన్నఏమాత్రం,ప్రయాణికుల అవసరాలను గుర్తించలేని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి. తొరూర్ బస్టాండ్ ఆవరణలో అభివృద్ధి పనులు చేపట్టాలని, ప్రయాణికులు,కోరుతున్నారు. తొర్రూర్ బస్ డిపోకు బస్సులపై వచ్చే ఆదాయమే కాక కార్గో సేవల ద్వారా మరియు బస్టాండ్ ఆవరణలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ల ద్వారా బస్టాండ్ ఆవరణ లోపల ఉన్న షాపుల ద్వారా సుమారు, మూడులక్షల, రూపాయల, వరకు, కిరాయిలు వస్తాయి. అట్టి డబ్బులు దేనికి ఖర్చు పెడుతున్నారో తొర్రూర్ పట్టణ ప్రజలకు డిపో మేనేజర్ ప్రజలకు తెలియజేయాలని, డిపోకు ఆదాయ ము తెచ్చుదే కాదు ప్రయాణికుల కష్టనష్టాలను కూడా చూసే విధంగా డిపో మేనేజర్ వ్యవహరించాలని, ప్రయాణికులు, కోరుతున్నారు. తొర్రూర్, బస్టాండ్ అభివృద్ధిచేసే, విధంగాచర్యలు, తీసుకోవాలని, ప్రయాణికులు, కోరుతున్నారు. బస్టాండ్ సమస్యల పై మున్సిపల్ చైర్మన్ శ్రవణ్ కుమార్, కమిషనర్ వీ .శ్యాంసుందర్ లన్న తొర్రూర్ బస్టాండ్ అభివృద్ధి పనులపై ఒక దృష్టి సారించి ప్రయాణికుల కష్టనష్టాలను తీర్చగలరని మున్సిపల్ ప్రజలే కాక తొర్రూర్ బస్టాండ్ కు వచ్చిపోయే ప్రయాణికులు కోరుతున్నారు. తొర్రూర్ ను అభివృద్ధి పథంలో ముందుచే విధంగా తొర్రూర్ బస్టాండ్ ఆదర్శ బస్టాండ్ గా తీర్చగలరని ప్రజలు కోరుతున్నారు.

# మొక్కలు నాటడమే కాదు.. సంరక్షణే ముఖ్యం

- సాదుల పవన్ కుమార్
- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్
- నంగునూర్ జూనియర్ కాలేజీలో ఘనంగా మెగా ప్లాంటేషన్
- పచ్చదనం పెంచుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. భవిష్యత్తును కాపాడుదాం



నంగునూర్ మండలం ఆగస్టు 25 విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా నంగునూర్ జూనియర్ కాలేజీ ఆవరణలో మంగళవారం మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, గ్రామ సర్పంచ్ సనాదుల బాల పోచయ్య, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కే. శివకోటి కలిసి కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. నంగునూర్‌ను మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు ప్రజలు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి నితీష్ కుమార్,, ఫీల్డ్ అసిస్టెంట్ దేవులపల్లి నర్సింగరావు, బీనబోయిన అశోక్, రాగుల అశోక్, సిర్రం భాను, సీఏలు జహీర్,స్వప్న, సుజాత, లావణ్యతో పాటు గ్రామస్థాయి సిబ్బంది మరియు కళాశాల సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.

# బెల్లంపల్లిలో ఘనంగా వన మహోత్సవం

- మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించాలి
డిప్యూటీ కలెక్టర్ పి. చంద్రయ్య



బెల్లంపల్లి ఆగస్ట్ 25 విజన్ ఆంధ్ర : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని డిప్యూటీ కలెక్టర్ పి. చంద్రయ్య సూచించారు. బెల్లంపల్లి మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఆర్. మహేందర్ ఆధ్వర్యంలో మంగళవారం వన మహోత్సవం నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ కలెక్టర్ పి. చంద్రయ్య మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నాటిన మొక్కలను నిరంతరం సంరక్షించి వృక్షాలుగా ఎదిగేలా చూడాలని సూచించారు.

మండలంలోని గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలు, ఖాళీ ప్రదేశాలు, రహదారుల వెంట మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎఫ్‌డీఓ ఎం. విజయ్‌కుమార్, ఎఫ్ఆర్ఓ చ. పూర్ణచందర్, ఎంపీఓ కృష్ణవేణి, ఏపీఓ రజియా, ఏపీఎం విజయలక్ష్మి, మండలంలోని సర్పంచులు, ఈజీఎస్ సిబ్బంది, ఐకేపీ సభ్యులు, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## కరీంనగర్ పార్లమెంట్ టిఆర్ఎస్ రక్షణ సేన ఇన్చార్జిగా మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు

**- హుస్నాబాద్‌లో బార్ సభ్యుల ఆధ్వర్యంలో ఘన సన్మానం**

హుస్నాబాద్ ఆగష్టు 25 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బార్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా కరీంనగర్ మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం హుస్నాబాద్ బార్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తనను టిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు ఇంచార్జి రాష్ట్ర సేనగా నియమించినందుకు పార్టీ అధ్యక్షురాలు కవితకు, న్యాయవాదులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నియమించిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కన్నోజు రామకృష్ణ, బాకం సంపత్, ఒగ్గోజు సదానందం, జువ్వాల్ నాయక్, చిత్తారి హన్మయ్య, జె. కిరణ్, డీ. ప్రవీణ్, ఎస్. అశోక్, సంపత్, సూర్య భాస్కర్, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కుమార్, రఘువీర్, పరుశురాం, రాజ్యలక్ష్మి, ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సంఘం నేత విరాహత్ అలీని పరామర్శించిన ఎడిటర్ నరేందర్



గజ్వేల్, 25 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : మాతృ వియోగానికి గురైన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీని, గత ఆరు రోజులుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు, ఆయా రాజకీయ పార్టీల ప్రముఖులు, అధికారులు, ప్రజా సంఘాల బాధ్యులు, కార్మిక సంఘాలు, కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో గజ్వేల్ తరలివచ్చి పరామర్శిస్తున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం నాడు విజన్ ఆంధ్ర తెలుగు దిన పత్రిక ఎడిటర్ నరేందర్, సిద్దిపేట జిల్లా విజన్ ఆంధ్ర ప్రతినిధి దేవులపల్లి ఎల్లయ్య, గజ్వేల్ విజన్ ఆంధ్ర పత్రిక విలేకరి శ్రీకాంత్ చారి, విరాహత్ అలీని పరామర్శించి ఓదార్చారు.

## వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

ముధోల్:25ఆగస్టు:విజన్ ఆంధ్ర : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఎంపీడీవో లవ కుమార్ అన్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సర్పంచ్ లు, సిబ్బందితో కలిసి ఎంపీడీవో మొక్కలను నాటారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామాల్లో ఇంటి ఆవరణ, ఖాళీ ప్రదేశాల్లో, చెరువు గట్లపైన ఈత మొక్కలను నాటడం జరిగిందన్నా రు. మొక్కలను నాటడం వల్ల పర్యావరణ సమతుల్యతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం అందుతుందన్నారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. ప్రతి ఇంటి ముందర మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడా లని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ వో శిరీష, తరోడ సర్పంచ్ అరిపొద్దిన్, ఉప సర్పంచ్ రజిత హనుమంత్ రావు, ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఆయా గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు

## పులిగిల్ల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన మండల విద్యాధికారి

పులిగిల్ల: నడికూడ మండల విద్యాధికారి కున్సోతు హనుమంతరావు మంగళవారం పులిగిల్ల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఫీచీ కార్యక్రమం పై జరుగుతున్న బోధన విధానాన్ని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించి, వారి అభ్యసన స్థాయిని స్వయంగా తెలుసుకున్నారు. తరగతి గదులను సందర్శించిన విద్యాధికారి, ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్న విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులతో ప్రశ్నలు అడిగి వారి అవగాహన, స్పందన మరియు అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అలాగే పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ రికార్డులను పరిశీలించి, వాటి నిర్వహణపై పలు సూచనలు చేశారు.

అనంతరం విద్యార్థుల అభ్యసన లోపాలను అధిగమించేందుకు నిర్వహిస్తున్న రెమిడీయల్ తరగతుల విధానాన్ని పరిశీలించారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా ప్రత్యేక బోధన అందిస్తున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేసి, మరింత మెరుగైన ఫలితాల కోసం విద్యార్థులపై



వ్యక్తిగత శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్, ఉపాధ్యాయులు ఉమా, పద్మ, కవిత, ప్రదీప్, రాజేష్, సరూప రాణి తదితరులు పాల్గొన్నారు. పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని విద్యాధికారి అభినందించారు.

## మిలాద్-ఉన్- నబీ ఊరేగింపునకు పటిష్ట బందోబస్తు

**- శాంతియుత వాతావరణంలో ఊరేగింపు నిర్వహణకు పోలీసుల చర్యలు**

**- నిర్వాహకులు, ముస్లిం కమ్యూనిటీ పెద్దలతో ఇజ్బా, ACP సమావేశం**

**- ఊరేగింపు మార్గాన్ని పరిశీలించి అధికారులకు కీలక సూచనలు**

జగద్గిరిగుట్ట, ఆగష్టు 25 (విజన్ ఆంధ్ర): మిలాద్--ఉన్--నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం నిర్వహించనున్న ఊరేగింపును ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు కుత్బుల్లాపూర్ పోలీసులు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కుత్బుల్లాపూర్ డిసిపి ఎన్. కోటి రెడ్డి, ఏసిపి ఏ. బాలగంగి రెడ్డితో కలిసి మంగళవారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మిలాద్--ఉన్--నబీ ఊరేగింపు నిర్వాహకులు, ముస్లిం కమ్యూనిటీ పెద్దలతో ప్రత్యేకంగా సమావేశమై ఊరేగింపు నిర్వహణ, మార్గం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు, బందోబస్తు ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు. అనంతరం డిసిపి, ఏసిపి లు పోలీసు అధికారులతో కలిసి ఊరేగింపు జరిగే మార్గాన్ని స్వయంగా పరిశీలించారు. మార్గంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రజలకు




అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఊరేగింపు సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అప్రమత్తంగా ఉండాలని, నిర్వాహకులు పోలీసులకు పూర్తిగా సహకరించాలని అధికారులు సూచించారు. మిలాద్--ఉన్--నబీ ఊరేగింపు సోదరభావం, శాంతి, సామరస్యానికి ప్రతీకగా ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మేడ్చల్ డివిజన్ హెచ్-82 యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యం**

**రాష్ట్ర ఆదేశాల మేరకు నూతన డివిజన్ బాడీ ఏర్పాటు**

**అధ్యక్షుడిగా హోలి.. ప్రధాన కార్యదర్శిగా రాము**

**వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రకాష్, పద్మారావు ఎన్నిక**

**కార్మికులకు అండగా నిలుస్తామని నాయకుల భరోసా**

కుత్బుల్లాపూర్ ఆగస్ట్ 25 (విజన్ ఆంధ్ర): హెచ్--82 యూనియన్ రాష్ట్ర ఆదేశాల మేరకు మేడ్చల్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం సాయంత్రం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర నాయకులు హరిశర్మ, కంపెనీ నాయకులు రాంబాబు, సర్కిల్ నాయకులు రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పలువురు కార్మికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మికుల సమక్షంలో డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా హోలి, జనరల్ సెక్రటరీగా రాము, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ప్రకాష్, పద్మారావులను ఎంపిక చేశారు. కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు. డివిజన్ పరిధిలోని ప్రతి



కార్మికుడికి అండగా నిలిచి, వారి సమస్యలను యూనియన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పోరాడుతామని నూతన కార్యవర్గ సభ్యులు హామీ ఇచ్చారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పనిచేస్తామని, ఏ సమస్య వచ్చినా కార్మికులకు భరోసా కల్పించేలా నిర్ణయాలు తీసుకుంటామని నాయకులు స్పష్టం చేశారు. నూతన కార్యవర్గ ఎన్నికపై కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.



## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### ఒకటో వార్డులో వన మహోత్సవ కార్యక్రమం

### హుస్నాబాద్ చైర్ పర్సన్ దండి లక్ష్మి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 25 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆధ్వర్యంలో 1వ వార్డులో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా,వాటిని సంరక్షించి పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన వాతా వరణాన్ని అందించవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలు,రహదారుల వెంట మరియు ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. హుస్నాబాద్ పట్టణాన్ని పచ్చదనం మరియు పరిశుభ్రతలో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్ పర్సన్ చిత్తారీ పద్మ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సిద్ధార్థ్,కౌన్సిలర్లు చెన్నవేణి అనూష, బూరుగు లత,పిల్లి తిరుపతి, బొలిశెట్టి రాజు, లావుడ్యా సంపత్,సావుల మంజుల, పూదరి వరప్రసాద్, కేశవేణి రమేష్, వైద్యం కిరణ్ ప్రసాద్,బత్తుల స్వరూప, కో ఆప్షన్ సభ్యులు ఖాత గ్లోరినా, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి పైప్ లైన్ పనులను పరిశీలించిన డీఈ

ముధోల్:25ఆగస్టు: విజన్ ఆంధ్ర ముధోల్ : మండలంలోని అష్ట గ్రామంలో జరుగుతున్న తాగునీటి పైప్ లైన్ పనులను మిషన్ భగీరథ డి ఈ అరుణ్ మంగళవారం పర్యవేక్షించారు. గ్రామంలో తాగునీటి సమస్య తీర్చడానికి సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ గ్రామంలోని బోరు మోటర్ ద్వారా పైప్ లైన్ వేయించడం జరిగిందని డి ఈ కి తెలియజేశారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని సమస్యను తీర్చడానికి ఓ హెచ్ ఆర్ ఎస్ ట్యాంకులు అవసరమని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సానుకూలంగా స్పందించిన డీఈ నీటి సమస్య పరిష్కారానికి లేకుండా చేస్తానని తెలిపారు.

# మొక్కల సందడిగా వనమహోత్సవం..

**- మొక్కలు నాటిన అధికారులు, ప్రజాప్రతినిధులు**

**- పచ్చని మొక్కలతో సందడిగా కార్యక్రమం..**

**- మండల కేంద్రంలో సర్పంచ్ మల్లం కనకవ్వ, బొబ్బాయిపల్లిలో సర్పంచ్ సంపత్, ముద్దాపూర్‌లో శ్రీకాంత్ రెడ్డి**



లికుకునూరుపల్లి, ఆగష్టు 25,విజన్ ఆంధ్ర : వనమహోత్సవంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలు సందడిగా మారాయి.. మంగళవారం గ్రామాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో విస్తృతంగా మొక్కలు నాటి, స్థానికులు వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని వారు కోరారు. మొక్కలు నాటడమే కాకుండా వాటికి క్రమం తప్పకుండ నీరు పోసి పెంచినప్పుడే వనమహోత్సవ లక్ష్యం నెరవేరుతుందని అధికారులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, జిల్లా వ్యవసాయ అధికారిణి స్వరూపరాణి, ఎంపీడీఓ మహబూబ్ అలీ, స్థానిక సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య పాల్గొని మొక్కలు నాటారు. రామచంద్రపురంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ తో కలిసి మొక్కలు నాటారు. బొబ్బాయిపల్లిలో స్థానిక సర్పంచ్ సంపత్ యాదవ్, ముద్దాపూర్ లో సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, మెదినీపూర్ లో సర్పంచ్ మధుమోహన్ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం మెదినీపూర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమం ఎపిసోడ్ -104 ప్రత్యక్ష ప్రసారాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యసాయ అధికారి గోవింద రాజు, ఏఈఓ రమ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులపై కేసులు ఎత్తివేయాలి...

బెల్లంపల్లి ఆగస్ట్ 25 విజన్ ఆంధ్ర : ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును కూడా నేరంగా పరిగణించడం సరికాదని సీపీఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్ అన్నారు. వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులపై షాద్‌నగర్ పోలీసులు నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

జీవో నంబర్ 97తో పాలిటెక్నిక్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆర్డీవో కార్యాలయం వద్ద విద్యార్థులు నిరసన చేపట్టగా, వారికి మద్దతుగా ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఆకాష్ నాయక్, ఎస్ఎఫ్ఐ నాయకుడు శ్రీకాంత్, బీజేపీ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొనడాన్ని తప్పుగా పరిగణించడం సరికాదన్నారు. లింగారెడ్డిగూడ చౌరస్తా వద్ద విద్యార్థులు తమ సమస్యలపై పోరాటం చేస్తుంటే వారికి మద్దతు తెలిపిన వారిపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.

ప్రజలకు వ్యతిరేకంగా ప్రభుత్వాలు జీవోలు తీసుకొచ్చి అమలు చేయాలని ప్రయత్నించినప్పుడు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేయడం సహజమన్నారు. ప్రతి నిరసనకు ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలంటే ఉద్యమాలు నిర్వహించడం సాధ్యం కాదని తెలిపారు. ఉద్యమ పరిస్థితులు, ప్రజా సమస్యలను బట్టి పోరాట కార్యాచరణను నిర్ణయించుకుంటారని అన్నారు.

జీవో నంబర్ 97 పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుకు శాపంగా మారితే ప్రభుత్వం వెంటనే దాన్ని రద్దు చేయాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యమాలు చేస్తున్న వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం సరైన విధానం కాదని, వెంటనే కేసులను ఎత్తివేయాలని కోరారు. కేసులు ఎత్తివేయకపోతే సీపీఐ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఇందుకు షాద్‌నగర్ పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందని కొండు బానేష్ అన్నారు.

# వన మహోత్సవం కార్యక్రమం పర్యావరణ సంరక్షణకు దోహదం చేస్తుంది

**- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు**

సారంగాపూర్ ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర) : మండలంలోని ఆడెల్లి పోచమ్మ హరితవనంలో మంగళవారం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా భారీ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, చీఫ్ కన్జర్వేటివ్ ఫారెస్ట్ బాసర సర్కిల్ అపర్ణ, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందని అన్నారు. మనమంతా ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవనం కొనసాగించాలంటే తప్పనిసరిగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, నాటిన మొక్కలను సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని చెప్పారు. మొక్కలు నాటడం వల్ల పచ్చదనం పెంపొందించడమే కాకుండా, ప్రకృతితో బంధాన్ని పెంచుకోవడానికి దోహదపడుతుందని తెలిపారు. మొక్కలు నాటడానికి కేవలం ఒక కార్యక్రమంలా కాకుండా ఒక యజ్ఞంలా చేపట్టి భావితరాలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించాలన్నారు.

**- ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి:జిల్లా ఎస్పీ జానకి షర్మిల**

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చిన్ననాటి నుండే పర్యావరణ పరిరక్షణ బాధ్యతను తీసుకోవాలన్నారు. మనం నాటిన మొక్కలు తరతరాలకు ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. విరివిగా మొక్కలు నాటడం వల్ల కాలుష్యాన్ని కూడా తగ్గించిన వారమవుతామని తెలిపారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడితేనే మానవాళికి మనుగడ ఉంటుందని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కంకణ బదులు కావాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు మహిళా సంఘాలు భాగస్వామ్యం కావాలని చెప్పారు.

**అటవీ విస్తీర్ణ లక్ష్యం పెంచేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందివ్వాలి: చీఫ్ కన్జర్వేటివ్ ఫారెస్ట్ బాసర సర్కిల్ అపర్ణ**

అటవీ విస్తీర్ణం పెంచేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని సిసిఎఫ్ బాసర సర్కిల్ అపర్ణ తెలిపారు. భౌగోళికంగా అటవీ ప్రాంతం 33 శాతం ఉండాలని, అప్పుడే పర్యావరణ సమతుల్యత ఉంటుందని అన్నారు. జిల్లాలో అటవీ విస్తీర్ణం పెంచేందుకు వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటిని రక్షించాలని కోరారు. పిల్లల పుట్టినరోజులు, వివాహ దినోత్సవాలు, తదితర శుభకార్యాల సందర్భంగా అతిథులకు మొక్కలు బహుమతులుగా ఇవ్వాలన్నారు. జిల్లాలో ఇప్పటికే వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం విస్తృతంగా కొనసాగుతుందని తెలిపారు.

సింగిల్ యూసేజి ప్లాస్టిక్ ను వాడకుండా ఉండి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని వివరించారు.

కళాజాత బృందాలు పర్యావరణ పరిరక్షణ, చెట్లు పెంచడం వల్ల కలిగే లాభాలను సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా వివరించారు.

అనంతరం అధికారులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు కలిసి భారీగా మొక్కలను నాటారు.

ఈ వనమహోత్సవం కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డీఎస్పీ శ్రీనివాస్, ఎంపీడీవో లక్ష్మీకాంతరావు, ఎంపీఓ అజీజ్ ఖాన్, సర్పంచ్ లు అడెల్లి దండు సాయన్న, కూనేరు భూమన్న, స్థానిక ప్రజలు, విద్యార్థులు, అటవీ శాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వ అటవీశాఖ వారి ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్ట్ 25 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వ అటవీశాఖ వారి ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది ఇందులో ఆర్మూర్ మున్సిపల్ చైర్పర్సన్ గోనె లహరి రఘు గారు. మరియు వి చంద్రశేఖర్ రావు ఎఫ్ డి ఓ గారు బి అరుణ్ కుమార్ ఎఫ్ ఆర్ వో గారు మరియు రేంజ్ ఆఫీసర్స్ ఫారెస్ట్ ఆఫీసర్స్ మరియు పోలీసు సిబ్బంది వారు తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్రస్థాయి పరుగు పందాలకు సీఓఈ విద్యార్థులు

### - సౌత్‌జోన్ ఎంపికకు ప్రతిభ కనబరచాలని ప్రిన్సిపాల్ సూచన

బెల్లంపల్లి ఆగస్ట్ 25 విజన్ ఆంధ్ర : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ (సీఓఈ)కి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పరుగు పందాల పోటీలకు ఎంపికయ్యారు. ద్వితీయ సంవత్సరం చదువుతున్న కొంపల్లి రాకేశ్, బండారి వినయ్ 12వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ సౌత్‌జోన్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలకు ఎంపికైనట్లు మంచిర్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సాంబశివమూర్తి, కార్యదర్శి మారయ్య తెలిపారు. జేఎన్ఎస్ స్టేడియంలో పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆకిడి విజయసాగర్ విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సౌత్‌జోన్‌కు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు సూపరింటెండెంట్ ఏ. రాజశేఖర్, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీపతి, హౌస్ మాస్టర్లు ఎన్.ఎస్. వర్మ, మల్లికార్జున్ తదితరులు అభినందనలు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి వామన్, ముచ్చకుర్తి రాజశేఖర్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో మామిడిపల్లి నలంద హై స్కూల్లో మన కాలనీ మన భద్రత మన బాధ్యత సదస్సు..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్ట్ 25 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మన కాలనీ మన భద్రత మన బాధ్యత కార్యక్రమంలో మంగళవారం రోజున భాగంగా మామిడిపల్లి నలంద హైస్కూల్లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్మూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది ఈ సదస్సులో ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తు పదార్థాల డ్రగ్స్ నిర్మూలన డ్రగ్స్ గంజాయి వంటి వ్యసనాలకు యువత విద్యార్థులు దూరంగా ఉండాలి వాటి వల్ల జరిగే నష్టాలను వివరించారు ట్రాఫిక్ నియమాలు మైనర్ డ్రైవింగ్ చేయకూడదని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు సైబర్ నేరాలపై అప్రమత్తత ఆన్లైన్ మోసాలు సోషల్ మీడియాలో జరిగే సైబర్ నేరాల పట్ల విద్యార్థులు ఎలా అలర్ట్ గా ఉండాలో అవగాహన కల్పించారు యువత మంచి మార్గంలో నడిచి సమాజ భద్రతలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పోలీసు అధికారులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# పర్యావరణ పరిరక్షణకు మొక్కలే రక్షణ కవచం

### - శివరంజని, తూనికలు కొలతల జిల్లా అధికారి, మండల ప్రత్యేకాధికారి , ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి

### - ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

నంగునూరు మండలం ఆగస్టు 25 విజన్ ఆంధ్ర పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తూనికల కొలతల జిల్లా అధికారి, నంగునూరు మండల ప్రత్యేకాధికారి శివరంజని, ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని వెంకటాపూర్, మైసంపల్లి గ్రామాల్లో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచులు సోమిరెడ్డి నరేశ్ రెడ్డి, సంతోష్ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శివరంజని, దేవులపల్లి యాదగిరి, మహిపాల్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత కూడా ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మొక్కలను ప్రతి ఇంటికి కనీసం పది చొప్పున అందించి, వాటిని నాటి సంరక్షించేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటే సమయంలో విద్యుత్ తీగల కింద మొక్కలు నాటకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. భవిష్యత్‌లో చెట్ల పెరుగుదల వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అడవులు అంతరించి పోవడం, పచ్చదనం తగ్గిపోవడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని చెప్పారు. దీనివల్ల వర్షపాతం ప్రభావితం అవుతోందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలను నాటి వాటిని చిన్నారుల మాదిరిగా సంరక్షించాలని పిలుపునిచ్చారు.

వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు, ఎంపీఓ కనకరాజు, ఏపీఓ రాజబాబు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి వాసవి భజన బృందం చేయూత

బెల్లంపల్లి ఆగస్ట్ 25 విజన్ ఆంధ్ర : ఆర్థిక ఇబ్బందులతో వివాహం జరుపుకోలేని పేదింటి ఆడబిడ్డకు వాసవి భజన బృందం సహాయక సంఘం అండగా నిలిచింది. బెల్లంపల్లి మండలం ఆకనపల్లి గ్రామానికి చెందిన పులివేణి తార--కీర్తిశేషులు బక్కయ్య దంపతుల కుమార్తె లావణ్య వివాహం ఆదివారం జరగనున్న నేపథ్యంలో కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న బృందం సభ్యులు వివాహానికి అవసరమైన సామగ్రిని అందజేశారు. వాసవి భజన బృందం తరఫున రూ.11 వేల ఆర్థిక సహాయం అందించారు. భాస్కర్ హోమ్ నీడ్స్ నిర్వాహకుడు కాసనగట్టు భాస్కర్ వివాహానికి అవసరమైన స్టీల్ సామగ్రి, వంట పాత్రలను అందజేశారు. వాసవి క్లబ్ బెల్లంపల్లి అధ్యక్షుడు కొలిపాక అరవింద్ 50 కిలోల బియ్యాన్ని అందించారు. భజన బృందం కార్యదర్శి ఎలుగూరి అంజయ్య, కోశాధికారి తణుకు నందయ్య వివాహానికి అవసరమైన వస్త్రాలను అందజేశారు. సభ్యులు కొమురవెల్లి మహేందర్ రూ.1,100 నగదు, పాత శ్రీకాంత్ వంట నూనెను అందించారు. పేద కుటుంబానికి చెందిన ఆడబిడ్డ వివాహానికి



తమవంతు సహాయం అందించిన భజన బృందం సభ్యులకు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన గౌరవ సలహాదారు చిలువేరు పద్మావతి, కార్యదర్శి అంజయ్య, కోశాధికారి నందయ్య, సభ్యులు చిలువేరు శ్రీధర్, చిలువేరు శ్రీనివాస్, కాసనగట్టు భాస్కర్, కాసనగట్టు శశిధర్, సలహాదారులు రేణిగుంట్ల శ్రీనివాస్, బాల సంతోష్, నలమాసు సంతోష్, మహిళా సభ్యులు చిలువేరు నికిత, చిలువేరు వినీత, తనకు వనజ తదితరులు పాల్గొన్నారు.

# చింతకుంటపల్లి గ్రామంలో ఘనంగా వన మహోత్సవం

విజన్ ఆంధ్ర కేశంపేట 26 మండల పరిధిలోని చింతకుంట పల్లి గ్రామంలో ఒనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు గ్రామ సర్పంచ్ పోచమని రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ యాదవ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత మొక్కలు నాటి వాటిని రక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోచమ్మని రమేష్ యాదవ్ ఉపసర్పంచ్ సంధ్య శ్రీకాంత్ సెక్రటరీ మురళి యూబీఐ కోఆర్డినేటర్ శివ ఎన్ వి వై ప్రణాళిక యాదవ్ అర్సెట్టి శిక్షణ మహిళలు గ్రామస్తులు పాల్గొని మొక్కలు నాటారు.



# ఆల్ ఇండియా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ వైస్ ప్రెసిడెంట్‌గా బోథ్ వాసి

బోథ్. ఆగస్టు 25. (విజన్ ఆంధ్ర) : బీహార్ రాష్ట్రంలోని సమస్తీపూర్ జిల్లాలోని దర్భన్ సారాయి పట్టణంలో రెండు రోజులపాటు జరిగిన ఆలిండియా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ 13వ మహాసభలు విజయవంతంగా



ముగిశాయి. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి బీడీ కార్మికుల ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరై బీడీ కార్మికుల సమస్యలు, హక్కులు, సంక్షేమం, ఉపాధి భద్రత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ మహాసభల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన బి. గోవర్ధన్ ఆలిండియా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ బీడీ కార్మికుల సమస్యలను జాతీయ స్థాయిలో బలంగా వినిపించేందుకు తన వంతు కృషి చేస్తానని బి. గోవర్ధన్ తెలిపారు. తనను జాతీయ వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఫెడరేషన్ నాయకత్వానికి, దేశవ్యాప్తంగా ఉన్న బీడీ కార్మికుల ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బి. గోవర్ధన్ ఎన్నిక పట్ల తెలంగాణ బీడీ కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.




## ఓటు కోల్పోయిన ఓటర్లు13 రకాల ఆధారాలతో ఓటు హక్కుకాపాడుకోవాలి

### - హుస్నాబాద్ ఆర్డీవో వి. రామ్మూర్తి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 25 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం 2026 ప్రక్రియలో భాగంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి వి. రామ్మూర్తి ఆధ్వర్యంలో మంగళవారం రోజున అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రస్తుతం రెండు రకాల ఓటర్లకు నోటీసులు జారీ చేయబడ్డాయన్నారు. ప్రస్తుత ఓటరు జాబితాలోని వివరాలకు పాత ఓటరు జాబితాలోని వివరాలకు పొంతన లేకపోయిన ఓట్లు 49,216అని,గత ఎస్ఐఆర్ తో మ్యాపింగ్ కాని ఓట్లు 4045 ఉన్నాయన్నారు.పై రెండు కేటగిరీలకు సంబంధించిన ఓటర్లకు బిఎల్ఓ ద్వారా నోటీసులు జారీ చేయబడ్డాయన్నారు. నోటీసులు అందుకున్న వారు తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ వద్ద తగిన ఆధారాలతో హాజరుకావాలని ఓటర్లను కోరారు.నోటీసులు అందుకున్న వారు 13 రకాల తగిన ఆధారాలు చూపించి ఓటును కాపాడుకోవాలని తెలిపారు. ఓటర్ల జాబితాలో పేరు లేని వారు అక్టోబర్ 1వ తేదీ 2026 వరకు 18 సంవత్సరాలు దాటినచో సెప్టెంబర్ 16వ తేదీ లోపు ఫామ్6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులతో చెలగాటమా పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు ఏటుపోతుంది?



కేశంపేట విజన్ ఆంధ్ర 26 పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు కోసం వారి న్యాయపరమైన డిమాండ్లకు మద్దతుగా రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం జీవో 97 ను పునపర్తి పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నాం ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపిన బిజెపి నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఇతర విద్యార్థి నాయకులపై స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ కేసులు పెట్టించాలని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు వెళితే నిర్లక్ష్య ధోరణి వివరించిన వీర్లపల్లి శంకర్ గురించి మాట్లాడినందుకు ఈ కేసులు నమోదు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిదర్శనమని బిజెపి రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కర్రేడ్ల నరేందర్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షాల బాధ్యత అని ప్రజల తరపున గొంతు ఎత్తిన నాయకులపై కేసులు ఉద్యమాలను అణచివేయాలని చూస్తే తీవ్ర స్థాయిలో ఉద్యమాలు ఉంటాయని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాడితే కేసులు పెడతారా ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే పోలీసులు కేసులతో భయపెడతారా కేసులతో బీజేపీ నాయకులను విద్యార్థులను అణిచివేయడం కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల కాదు అని కరెక్ట్ గా నరేందర్ రెడ్డి అన్నారు శాంతియుతంగా నిరసనలకు సైతం కేసులు నమోదు చేసి పరిస్థితి రావడం ప్రజల సౌమ్య వ్యవస్థకే ప్రమాదకరమని పేర్కొన్నారు.

# మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందజేసిన గోండ్వాన సంక్షేమ పరిషత్

### -పిసా గ్రామ సభల ద్వారానే ఏజెన్సీ గ్రామాలు అభివృద్ధి బాట



వెంకటాపురం ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర) : షెడ్యూల్ ప్రాంతాలలో పిసా గ్రామ సభలకే ప్రాధాన్యత ఇవ్వాలని గొండ్వానా సంక్షేమ పరిషత్ నాయకులు కోరారు.ఏజెన్సీలో పిసా గ్రామసభల ద్వారానే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అదేవిధంగా 1/70కి విరుద్ధంగా అక్రమ వలసదారులకు ఇంటి పన్నులు,ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకూడదని ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి,జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ మాట్లాడుతూ.ఏజెన్సీ ప్రాంతాలలో పీసా చట్టం ప్రకారం గ్రామ సభలను నిర్వహించి, గిరిజనులకు స్వయం పాలన , స్థానిక వనరులపై పూర్తి అధికారాలు కల్పించాలనీ డిమాండ్ చేశారు.పీసా గ్రామ సభల ముఖ్యమైన అధికారాలు ఉంటాయని,ఆదివాసి భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడటం మరియు కోల్పోయిన భూమిని వెనక్కి తీసుకోవడం.చిన్న తరహా అటవీ ఉత్పత్తులపై పూర్తి యాజమాన్య హక్కులు కలిగి ఉంటాయని అన్నారు.గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులకు, ప్రాజెక్టులకు లబ్ధిదారుల ఎంపికకు పీసాగ్రామ సభ ఆమోదం తప్పనిసరి ఉండాలని అధికార యంత్రాంగానికి తెలియజేశారు. 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరుల భూములు విక్రయాలపై అలాగే వారి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వాటిపై ఎల్.టి.ఆర్ కేసులు నమోదు చేసి,ఇంటి పన్నులు నియంత్రణ చేయాలని కోరారు. వలస వస్తున్న గిరిజనేతరులకు ఎలాంటి హక్కు కలిగించవద్దని,.వలస నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని,ఏజెన్సీ గ్రామంలోని సామాజిక వనరుల నిర్వహణ బాధ్యత పిసాగ్రామ సభదే తెలిపారు.రాబోయే రోజుల్లో పిసా గ్రామసభ ముఖ్య ప్రాధాన్యత ఉండాలని,లేని పక్షంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో అనేక ఆ ఆందోళన కార్యక్రమాలు ప్రభుత్వం దృష్టికి వెళ్లేలా చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు.

# దేవాపూర్‌లో ఘనంగా వన మహోత్సవం

### - మొక్కలు నాటి సంరక్షించాలి: సర్పంచ్ సిడాం రాందాస్



బెల్లంపల్లి, ఆగస్టు 25 విజన్ ఆంధ్ర : కాసిపేట మండలం దేవాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఆశ్రమ బాలికల హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సిడాం రాందాస్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సంతోష్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు సూచించారు. మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర్తికాదని, వాటిని క్రమం తప్పకుండా సంరక్షించి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. చెట్లు పెరిగి పెద్దవైతే ప్రాణవాయువుతో పాటు చల్లని వాతావరణం, వర్షపాతం, నీటి వనరుల పరిరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కవిత, వార్డు సభ్యులు, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అటవీశాఖ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు. విద్యార్థులు, అధికారులు, ప్రజలు ఉత్సాహంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించారు.

మొక్కలను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించవచ్చని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఇంటి పరిసరాల్లో, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. 'మొక్కలను కాపాడుకుందాం.. భవిష్యత్‌ను కాపాడుకుందాం' అనే సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

## నేడు మర్కుక్ మండల ఎంఆర్పిఎస్ నూతన్ కమిటీ ఎన్నిక

### -ఎమ్మార్పిస్ మార్కుక్ మండలాధ్యక్షులు మొండి రమేష్

మర్కుక్ ఆగస్టు 25,(విజన్ ఆంధ్ర ) : సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు మండల ఇంచార్జి మొండి రమేష్ మాదిగ ఆధ్వర్యంలో మార్కుక్ మండల ఎమ్మార్పిస్ నూతన కమిటీని నేడు మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేయడం జరుగుతుందని మార్కుక్ మండలాధ్యక్షులు మొండి రమేష్ మాదిగ తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల పరిధిలో గల ఎమ్మార్పిస్ నాయకులు గ్రామ కమిటీల నాయకులు,ఎమ్మార్పిస్ అనుబంధ సంఘాల నాయకులు,సంగంలో పనిచేయాలనే ఉత్సాహం ఉన్నవారందరు కూడ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు తెలిపారు.



## పచ్చదనం పెంపొందించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలి

### - సర్పంచ్ పులుమామిడి అశోక్

చేవెళ్ల, ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర): గ్రామంలో పచ్చదనం పెంపొందించి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని సర్పంచ్ పులుమామిడి అశోక్ అన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే సంకల్పంతో వనమహోత్సవ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. వనమహోత్సవంలో భాగంగా మంగళవారం ఇంద్రారెడ్డినగర్‌లో రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పొదలను జేసీబీ ద్వారా తొలగించి, అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ప్రతి ఇంటా ఒక మొక్క, ప్రతి కుటుంబం పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలనే సందేశంతో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మొక్కలను చిన్ననాటి నుంచే పిల్లల మాదిరిగా సంరక్షించాలని సూచించారు. చెట్ల పెంపకం ద్వారా గ్రామాన్ని మరింత పచ్చగా, పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దవచ్చున్నారు. స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం చెట్ల పెంపకం ఎంతో అవసరమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పూర్ణచందర్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉచితంగా మునగ మొక్కలు అందజేత

ముధోల్: 25ఆగష్టు:విజన్ ఆంధ్ర : మండలంలోని ముద్గల్ ఫామ్ లో ఆగ్రో ఫారెస్ట్రీ పథకం కింద రైతులకు సర్పంచ్ మేకల అనురాధ గణపతి చేతులమీదుగా ఒక్కో రైతుకు 160 మునగ మొక్కలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మునగ సాగుతూ రైతులకు తక్కువ పెట్టుబడితో మంచి ఆదాయం పొందుతారన్నారు. వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయం సంపాదించవచ్చు అని సూచించారు. రైతులు ఆగ్రో ఫారెస్ట్రీ విధానాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ హార్టికల్చర్ ఆఫీసర్ జావిద్ పాషా, ఉద్యాన విస్తరణ అధికారి మోహిన్, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



కొంపల్లి, ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర): పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. కొంపల్లి సినీ ప్లానెట్ ఎదురుగా సుచిత్ర రోడ్డుపై ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో పడి ఉన్నట్లు డయల్-100కు సమాచారం అందింది. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోగా, అప్పటికే 108 అంబులెన్స్ సిబ్బంది అతడికి చికిత్స అందిస్తున్నారు. అనంతరం గాయపడిన వ్యక్తిని గాంధీ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి వయస్సు సుమారు 50 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉంటుందని పోలీసులు తెలిపారు. అయితే అతడి పేరు, చిరునామా, ఇతర వివరాలు తెలియలేదు. మృతుడి వివరాలను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదానికి కారణమైన వాహనం, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతుడిని గుర్తించగలిగిన వారు, ప్రమాదాన్ని ప్రత్యక్షంగా చూసిన వారు లేదా ప్రమాదానికి కారణమైన వాహనం గురించి సమాచారం ఉన్న వారు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ మేరకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ -- 8712568203, 8712510774

# గణిత విజ్ఞాన మేళాలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యార్థుల విజయదుందుభి!




హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగస్టు 25 : ప్రతిభకు కృషి తోడైతే విజయానికి హద్దులు ఉండవని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు మరోసారి నిరూపించారు. విభాగ్ స్థాయిలో నిర్వహించిన గణిత విజ్ఞాన మేళాలో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ బహుమతులను సాధించారు. ఈ విజయంతో పాఠశాల కీర్తిని మరింత ఇనుమడింపజేశారు.

గణిత శాస్త్రంపై ఆసక్తి, సృజనాత్మక ఆలోచనా విధానం, విషయ పరిజ్ఞానాన్ని విద్యార్థులు వినూత్న రీతిలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పిన్నోజు సాత్విక్ చారి విజ్ఞాన శాస్త్ర విభాగంలో ద్వితీయ బహుమతి సాధించి పాఠశాలకు మరో ఘనతను తీసుకొచ్చారు. అనంతరం పాఠశాల ప్రధానాచార్యులు మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయం కేవలం బహుమతులకు పరిమితం కాదని, వారి కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతకు లభించిన గౌరవం అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, దానిని వెలికితీసి, సరైన మార్గదర్శకత్వంతో ప్రోత్సహించడం పాఠశాల ప్రధాన లక్ష్యమన్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం.. విద్యార్థుల ప్రతిభకు తోడ్పాటు ఈ విజయానికి విద్యార్థుల ప్రతిభతో పాటు ఉపాధ్యాయుల నిరంతర కృషి, మార్గదర్శకత్వం కూడా కీలకమని పాఠశాల యాజమాన్యం తెలిపింది. పోటీలకు అవసరమైన శిక్షణ అందిస్తూ, ప్రతి దశలో విద్యార్థులకు అండగా నిలిచిన పాఠశాల ప్రధానాచార్యురాలు పాలారం శ్రీలత, ఉపాధ్యాయులు పున్న సోనీ, దొంగల సహస్రలను ప్రత్యేకంగా అభినందించారు. ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించడం ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను మాత్రమే కాకుండా, శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యా ప్రమాణాలను కూడా చాటిచెప్పారని అన్నారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సహ విద్యార్థులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# సుల్తాన్‌పూర్‌లో ఘనంగా 'వాన మహోత్సవం'

చౌట్కూర్, ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర): చౌట్కూర్ మండలం సుల్తాన్‌పూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 'వాన మహోత్సవం- 2026' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గీతారాణి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పరిసరాల్లో పెద్దఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ గీతారాణి రమేష్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమృద్ధిగా వర్షాలు కురవాలన్నా, గ్రామంలో ఆహ్లాదకరమైన పచ్చదనం వెల్లివిరియాలన్నా మొక్కల పెంపకం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ మహేష్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి పావని, పంచాయతీ సహాయకుడు కిషన్, గ్రామస్థులు పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై స్థానికులకు అవగాహన కల్పించారు.



## పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేసిన పూర్వ విద్యార్థి కుమ్మరి రాజేందర్ గౌడ్

షాబాద్,ఆగష్టు 25(విజన్ ఆంధ్ర) : షాబాద్ మండలంలోని సంకేపల్లిగూడ ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థి కుమ్మరి రాజేందర్ సౌండ్ సిస్టంను అందజేశారు. గ్రామ పెద్దలు,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో సౌండ్ సిస్టంను ప్రధానోపాధ్యాయుడు నాయుడు కి అందజేశారు.పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో సౌండ్ సిస్టంను అందజేసిన రాజేందర్‌ను గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు.పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, వార్డు నెంబర్ సోలిపేట నరేందర్ గౌడ్, బొగ్గుల సత్తయ్య, సత్తిరెడ్డి, జంగిరెడ్డి,చీమల నర్సింలు, సాయి కృష్ణారెడ్డి, సమీర్, మాల సత్యనారాయణ, చీమల యాదయ్య,బావగారి అంజయ్య,శివలింగం, మాజీ వార్డు నెంబర్ కుమ్మరి శీను, వెంకటయ్య,గ్రామపంచాయతీ కార్యదర్శి ఫయాజ్, అంగన్వాడీ టీచర్ పద్మమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గాలకు న్యాయం చేయాలి: చొక్కంపేట ఆంజనేయులు

**- చేవెళ్ల మైదానంలో ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై ప్రభుత్వానికి డిమాండ్**

చేవెళ్ల, ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర): ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను ప్రభుత్వం తక్షణమే అమలు చేసి ఆయా వర్గాలకు న్యాయం చేయాలని ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు డిమాండ్ చేశారు. చేవెళ్లలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించిన మైదానంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను కాలపరిమితితో అమలు చేయాలని కోరారు. అంబేద్కర్ అభయహస్తం హామీని అమలు చేసి అర్హులైన కుటుంబాలకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించాలని అన్నారు. ఇంటి స్థలం లేని నిరుపేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన మూడు కార్పొరేషన్లను బలోపేతం చేసి యువత, మహిళలు, నిరుద్యోగులకు రుణాలు, స్వయం



ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. గిరిజన గూడాలు, తండాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉన్నత విద్య, వృత్తి విద్య, పోటీ పరీక్షల్లో మరిన్ని అవకాశాలు కల్పించాలని కోరారు. యువతకు ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు పెంచి ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీల భూములను పరిరక్షించి, భూ ఆక్రమణలను అరికట్టి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల మైదానంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించిన నాటి ఆశయాలను ప్రభుత్వం గౌరవించాలని అన్నారు. డిక్లరేషన్‌లోని హామీలను కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా కార్యాచరణ ప్రణాళికతో అమలు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ప్రజా సంక్షేమ సంఘం ప్రజల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని చొక్కంపేట ఆంజనేయులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సామాజిక వేత్త సామ జైపాల్ రెడ్డి, ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, కార్యదర్శి చొక్కంపేట చంద్రశేఖర్, నాయకులు షాబాద్ ప్రవీణ్, యువ నాయకులు శేఖర్, మహేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బేగరి మహేష్, ప్రజా సంఘాల నాయకులు దేశమళ్ళ కృష్ణ, మహేష్, ఆలూరు రాజు, తలారి శ్రీనివాస్, బురాన్ నరేష్, తాళ్లపల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సమతుల్య పోషకాలతో అధిక దిగుబడులు సాధించాలి - ఏఓ శంకర్ లాల్

చేవెళ్ల, ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర) : సమతుల్య పోషకాలు అందించి సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఏఓ శంకర్ లాల్ తెలిపారు. ఆత్మ సౌజన్యంతో, వ్యవసాయ సహాయ సంచాలకులు బి. సురేష్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం ఆలూరు, చేవెళ్ల, మల్కాపూర్ గ్రామాల్లో క్షేత్రస్థాయి ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ శంకర్ లాల్ మాట్లాడుతూ... నేల స్వభావానికి అనుగుణంగా ఎరువులు వినియోగించాలని, శాస్త్రీయ సాగు పద్ధతులను పాటించాలని రైతులకు సూచించారు. వరి, కంది పంటల్లో సస్యరక్షణ, పోషక యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. తెగుళ్లు, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను క్షేత్రస్థాయిలో వివరించారు. సంప్రదాయ విధానాలతో పాటు శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు. పంటలకు అవసరమైన పోషకాలను సరైన మోతాదులో అందించాలని తెలిపారు. సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా పంట నాణ్యత, దిగుబడి పెంచుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు పి. బాలకోటేశ్వరరావు, వి. మౌనిక, కుమారి ఎం. ప్రతిభ, ఎ. గాయత్రి, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## భైర్గన్ పల్లి గ్రామంలో ఘనంగా వణ మహోత్సవం- పాల్గొన్న గ్రామ సర్పంచ్ సమంత యాదయ్య యాదవ్

విజన్ ఆంధ్ర కేశంపేట 26 భైర్గన్ పల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సమంతా యాదయ్య యాదవ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సర్పంచ్ సమంత యాదయ్య యాదవ్ సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో బి అర్ యస్ యువ నాయకులు బైకని శివకుమార్ యాదవ్ మాజీ సర్పంచ్ వెంకటేష్ యాదవ్ డిప్యూటీ సర్పంచ్ సభవత్ ధన్ సింగ్ నాయక్ యాదగిరిరావు కిషన్ నాయక్ వార్డు సభ్యులు రాజు నాయక్ బైకని అశోక్ యాదవ్ బాబు యాదవ్ మరియు గ్రామ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పుస్తెలతాడు చోరీ

సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర ఆగస్టు 25: వృద్ధురాలి ఇంట్లోకి చొరబడి ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును లాక్కెళ్లిన కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు మెదక్ టౌన్ ఇన్‌స్పెక్టర్ మహేష్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. మెదక్ పట్టణం సాయి నగర్ కాలనీకి చెందిన 68 ఏళ్ల బాలెశెట్టి సులోచన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి ఆమె మెడలోని సుమారు నాలుగు తులాల బంగారు పుస్తెలతాడు ను లాక్కెళ్లినట్లు తెలిపారు. ఈ ఘటన పై క్రైం ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టామన్నారు. దయారా స్ట్రీట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా కనిపించిన చాకలి మొగులయ్య (34) అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు ఆయన తెలిపారు. నిందితుడి నుంచి చోరీ కి గురైన 4 లక్షల 50 వేల విలువ గల బంగారు ఆభరణాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితుడి పై గతంలో ఆటో దొంగతనం, రేషన్ బియ్యం అక్రమ తరలింపు కేసులు ఉన్నట్లు తెలిపారు. కేసును ఛేదించిన క్రైమ్ టీం నర్సింలు, మల్లేశం ను ఇన్‌స్పెక్టర్ మహేష్ అభినందించారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ఎంతో అవసరం

**- ఈదులపల్లి సర్పంచ్ బంటారం సులోచన గణేష్ గౌడ్**

**- ఈదులపల్లి గ్రామంలో వనమహోత్సవా కార్యక్రమం.**

నందిగామ:ఆగస్టు 25(విజన్ ఆంధ్ర న్యూస్): పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ఎంతో అవసరమని,పచ్చని చెట్లు ప్రగతి మెట్లని ఈదులపల్లి సర్పంచ్ బంటారం సులోచన గణేష్ గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని ఈదులపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ బంటారం సులోచన గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామంలోని పాఠశాలలోని విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని పచ్చదనంతో నింపి,స్వచ్ఛమైన గాలి,ఆరోగ్యకరమైన



వాతావరణాన్ని భవిష్యత్ తరాలకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంధ్యారాణి, వార్డుసభ్యులు కుమారస్వామి, రాళ్లబండి అనూష,బంటారం శ్రీధర్ గౌడ్, హనుమంత గౌడ్, వడ్ల మౌనిక,కుంటోళ్ల నర్సింహ చించేటి పూర్ణ, ముత్యాల నర్సింహ గౌడ్, జయరాం గౌడ్,మాజీ సర్పంచ్ రాజు గౌడ్, మంగలి కృష్ణయ్య,కుమారి నర్సింహ,చేగూరి శివ,నాయకులు,గ్రామ పెద్దలు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత విద్యార్థి పరిషత్ ఇందూరు జిల్లా ఆర్మూర్ శాఖ ఆధ్వర్యంలో నగర నూతన కమిటీ..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్ట్ 25 ( విజన్ ఆంధ్ర) : అఖిల భారత విద్యార్థి పరిషత్ క్షత్రియ కళాశాలలో ఆర్మూర్ నగర నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హర్షవర్ధన్ గారు మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జులై 9న ప్రారంభించబడి విద్యార్థుల మరియు విద్యారంగా సమస్యల పైన అలాగే సమాజం పట్ల అనేకమైన కార్యక్రమాలు చేస్తుందని ఏబీవీపీ 1999 కార్గిల్ సమయంలో వీర జవానులన కు రక్తం ఇచ్చారు అని తెలియజేశారు కాకతీయ విశ్వవిద్యాలయం ఏబీవీపీ కార్యకర్త సామ జగన్మోహన్ గారు జాతీయ జెండా కోసం ఆయన చేసిన ప్రాణ త్యాగాల గురించి విద్యార్థులకు తెలియజేయడం అలాగే నూతన కమిటీ నగర అధ్యక్షుడిగా వెంకటరమణ చారి సార్ గారిని అలాగే నగర కార్యదర్శి సౌరబ్ ఠాకూర్ ఎన్నుకోవడం జరిగింది సుమారు 30 మంది ఏబీవీపీ కార్యకర్తలతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అని అన్నారు

ఈ కార్యక్రమంలో ఇందూరు విభాగ్ ఖేల్ కన్వీనర్ సాయికుమార్ గారు ఆర్మూర్ నగర వైస్ ప్రెసిడెంట్ స్నేహితు సిద్ధార్థ .గంగా ప్రసాద్ ఇతర విద్యార్థి కార్యకర్తలందరూ పాల్గొనడం జరిగింది.

# ప్రతి పాఠశాల తప్పనిసరిగా ఇన్‌స్పైర్ అవార్డ్స్ నామినేషన్లు పూర్తి చేయాలి...

**- జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్**

బోధన్, ఆగష్టు 25(విజన్ ఆంధ్ర) : ప్రతి పాఠశాల ఇన్‌స్పైర్ అవార్డ్స్ నామినేషన్లను తప్పనిసరిగా పూర్తి చేయాలని నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ పాఠశాల యాజమాన్యాలకు సూచించారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జె.సి.) ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపాళ్లు, సైన్స్ ఉపాధ్యాయులకు ఇన్‌స్పైర్ అవార్డ్స్ నామినేషన్లు, ఎకో క్లబ్స్ కార్యక్రమాలు, ఈకే పీడీ, మా కే నామ్, ఎన్.ఎస్.పీసీ, ఎస్.హెచ్.వి.ఆర్.తదితర అంశాలపై మండల విద్యాశాఖ అధికారి నాగయ్య అధ్యక్షతన అవగాహన కార్యక్రమం వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ విచ్చేసి మాట్లాడుతూ.. ప్రతి పాఠశాల నుంచి కనీసం ఐదు ఇన్‌స్పైర్ అవార్డ్స్ నామినేషన్లు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానం, సృజనాత్మకత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి కె.గంగా కిషన్ ఇన్‌స్పైర్ అవార్డ్స్ నామినేషన్ల ప్రక్రియపై ప్రిన్సిపాళ్లు, సైన్స్ ఉపాధ్యాయులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఆగస్టు 31లోపు అన్ని పాఠశాలలు ఇన్‌స్పైర్



అవార్డ్స్ నామినేషన్లతో పాటు ఎకో క్లబ్స్‌కు సంబంధించిన నమోదు, నోటిఫికేషన్లు ఇతర కార్యక్రమాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. మండల విద్యాశాఖ అధికారి నాగయ్య మాట్లాడుతూ.. బోధన్ పట్టణంలోని ప్రతి పాఠశాల ఎకో క్లబ్స్‌కు సంబంధించిన నోటిఫికేషన్లు, కార్యక్రమాలు ఇన్‌స్పైర్ అవార్డ్స్ నామినేషన్లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు ఈ కార్యక్రమాలకు ప్రాధాన్యతనిచ్చి విద్యార్థులను చురుకుగా భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రైవేటు పాఠశాలల యాజమాన్య బాధ్యులు, ప్రిన్సిపాళ్లు, సైన్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మద్దతు తెలిపితే కేసులు పెడతారా?

విజన్ ఆంధ్ర కేశంపేట 26 పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు కోసం న్యాయపరమైన డిమాండ్లకు మద్దతుగా నిలిచిన భారతీయ జనతా పార్టీ షాద్నగర్ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పై కేసు నమోదు చేయడం ప్రభుత్వ దుశ్చర్యాలకు ఎదర్శనమని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్ తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం వారి భవిష్యత్తు కోసం ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ఉన్న హక్కు అని ఆయన అన్నారు. విద్యార్థులకు మద్దతు తెలిపితే కేసులు పెడతారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జీవో నెంబర్ 97 కారణంగా పాలిటెక్నిక్ విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తక్షణమే జియో నెంబర్ 97ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారికి అండగా నిలిచే నాయకుల పై కేసులు నమోదు చేయడం సరికాదన్నారు కేసులతో ఉ ద్యమాలను అణచివేయాలని చూస్తే బిజెపి చూస్తూ ఊరుకోదని విద్యార్థుల న్యాయపరమైన డిమాండ్లకు అండగా నిలబడి ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే జియో నెంబర్ 97ను ఉపసంహరించుకోవాలని విద్యార్థుల భవిష్యత్తును చర్చించి వారికి న్యాయం చేయాలని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**-రేషన్ కార్డులది నిరంతర ప్రక్రియ**

**-అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందుతుంది**

**-ఆత్మ కమిటీ చైర్మన్ తాండ కనకయ్య గౌడ్**

మర్కుక్ ఆగస్టు 25,(విజన్ ఆంధ్ర ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందజేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మర్కుక్ మండల పరిధిలోని పాములపర్తి,ఇప్పలగూడెం,దామారకుంట గ్రామాలలో మంగళవారం నాడు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మ కమిటీ చైర్మన్ తాండ కనకయ్య గౌడ్ హాజరయ్యారు. ఆయా గ్రామాల సర్పంచ్ లు ములుగు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ తాండా కనకయ్య గౌడ్ తో కలిసి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషిచేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ కార్డుల ద్వారా రేషన్ సేవలు మరింత సులభతరం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు,లబ్ధిదారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి.

వెల్దండ ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర) : వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ పిలుపునిచ్చారు.

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల ప్రాంగణంలో మంగళవారం వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి గిరి గౌడ్, నాయకులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, మసిగుండ్ల వెంకటేష్, మరిపల్లి మంజుల శ్రీను, రేవల్లి మానస రాజు, సత్యనారాయణ , గ్రామ పంచాయితీ సిబ్బంది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో ఘనంగా వనమహోత్సవం

**- మొక్కలు నాటిన విద్యార్థులు**

**-కృష్ణ వార్డెన్ ఆధ్వర్యంలో పర్యావరణంపై అవగాహన**

కల్వకుర్తి, విజన్ ఆంధ్ర, ఆగస్టు 25: వనమహోత్సవం సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని ఎస్సీ ఏ ప్రభుత్వ వసతి గృహంలో మంగళవారం ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. వార్డెన్ కృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వసతి గృహ ఆవరణలో విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల పూల మొక్కలు, పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వార్డెన్ కృష్ణ మాట్లాడుతూ చెట్లను నాటడం మాత్రమే కాదు, వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులకు సూచించారు. చెట్ల వల్ల కలిగే ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు.

పచ్చదనం - పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి బాధ్యతగా పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ కరీంనగర్ ఆర్టీసీ బస్సుల్లో జేబుదొంగల కలకలం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 25 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నుండి కరీంనగర్ - హుస్నాబాద్ రూటులో నడిచే ఆర్టీసీ బస్సుల్లో జేబుదొంగలు ప్రయాణికుల విలువైన వస్తువులు కాజేస్తూ జేబులు కొట్టేస్తూ కలకలం సృష్టిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలని విలువైన వస్తువులు కాపాడుకోవాలి. అధికారులు స్పందించి జేబుదొంగల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ నుండి హుస్నాబాద్ వెళ్లే మార్గ మధ్యంలో నడిచే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల డబ్బులు, పర్సులు కొట్టేస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. బస్సుల్లో ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకుని కొంతమంది కేటుగాళ్లు ప్రయాణికుల దృష్టి మళ్లించి పర్సులు,విలువైన వస్తువులను అపహరిస్తున్నారు. మంగళవారం రోజున ఈ రూట్‌లో ప్రయాణిస్తున్న ఓ బస్సులో ప్రయాణికుల వద్ద డబ్బులు కొట్టేస్తుండగా ఒక దొంగను స్థానిక ప్రయాణికులు మరియు సిబ్బంది సమక్షంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరిగింది. ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులకు హెచ్చరిక సూచనలు చేస్తూ కరీంనగర్ హుస్నాబాద్ మార్గాల్లో ప్రయాణించే ప్రయాణికులందరూ తమ వద్ద ఉన్న నగదు, పర్సులు, హ్యాండ్‌బ్యాగుల పట్ల అత్యంత జాగ్రత్తగా కాపాడుకోవాలని సిబ్బంది కోరుతున్నారు. బస్సు ఎక్కే సమయంలో మరియు దిగే సమయంలో రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు మీ జేబులు, వస్తువులపై ప్రత్యేక దృష్టి పెట్టుకోవాలని సురక్షితమైన ప్రయాణం చేయాలని ప్రయాణికులను ఆర్టీసీ అధికారులు కోరారు.



# సింబయాసిస్ యూనివర్సిటీ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి


**- ప్రజావాణిలో మొదళ్లగూడ గ్రామస్తుల ఫిర్యాదు.**

**- గతంలో స్థానిక అధికారుల నుండి జిల్లా స్థాయి,కలెక్టర్ వరకు పిర్యాదు చేసిన శూన్యం.**

**- అధికారులు తుతూమంత్రాంగా తనిఖీలు, చర్యలు శూన్యం**

నందిగామ:ఆగస్టు 25(విజన్ ఆంధ్ర న్యూస్); రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం మొదళ్లగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని సింబయాసిస్ యూనివర్సిటీ చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని

సోమవారం నందిగామ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపిడివో అరుంధతీ,ఎంపీవో చక్రధర్ గౌడ్ లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మొదళ్లగూడా గ్రామస్తులు మాట్లాడుతూ సింబయాసిస్ యూనివర్సిటీ అక్రమ నిర్మాణాలకు తప్పుడు అనుమతులు పొందినట్లు ఆరోపించారు. గత కొన్ని నెలలుగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. సింబయాసిస్ సొసైటీకి సంబంధించిన




నిర్మాణాలపై గతంలోనూ పలుమార్లు స్థానిక అధికారుల నుండి జిల్లా స్థాయి,కలెక్టర్ వరకు అధికారులకు ఫిర్యాదులు చేసిన శూన్యంమని,ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు చేసినా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని,నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. అధికారులకు ఫిర్యాదులు అందినప్పటికీ ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి తక్షణమే నిర్మాణ పనులను నిలిపివేసి, అక్రమాలు నిజమని తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి,శేఖర్ రెడ్డి,జంగయ్య నరసింహ,యాదగిరి రెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులకు బెల్టులు టైలు బూట్లను అందజేసిన సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు

వెల్దండ ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని చెర్కూర్ గ్రామ పంచాయతి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బెల్టు,టై,ఐడి కార్డు, బూట్లు,అ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు చెరుకూరి రామరాజు,గ్రామపంచాయతీ కార్యదర్శి బాలరాజు తమ సొంత ఖర్చులతో విద్యార్థులకు ఉచితంగా మంగళవారం అందజేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి ఒక్క విద్యార్థికి అన్ని వసతులతో ప్రైవేటు పాఠశాలలకు సమానంగా చదువుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు,విద్యార్థులు క్రమశిక్షణ, శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల వసతుల కల్పనకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు,



ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండలు, వార్డు మెంబర్ పురుగుల లాలయ్య, రమేష్, జంగయ్య, ప్రధానోపాధ్యాయురాలు మౌనిక, ఉపాధ్యాయురాలు గీత తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## - 23 సార్లు రక్త దానం చేసిన రామకృష్ణ
## -రామకృష్ణ కు పలువురి ప్రశంసలు

సదాశివపేట: విజన్ ఆంధ్ర: సదాశివపేట మండలంలోని నిజాంపూర్ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్భంగా బ్రహ్మకుమారీస్ సంగారెడ్డి ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం లో పాల్గొని తన 23వ సారి రక్తదానం చేసారు. రామకృష్ణ ఇప్పటి వరకు 23 సార్లు రక్తదానం చేయడం తో పాటు పలు సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా ఉపాధ్యాయులు బోధనలోనే కాకుండా సమాజ సేవలో కూడా ముందు ఉంటారని నిరూపించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ... "రక్తదానం మించిన దానం మరొకటి లేదు. మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుంది. తాను ఇప్పటివరకు 23 సార్లు రక్తదానం చేశానని, రక్తదానం చేసిన ప్రతిసారీ ఒక కొత్త ప్రాణానికి సహాయం చేశానన్న తృప్తి కలుగుతుందన్నారు.

ఉపాధ్యాయుడిగా పిల్లలకు విద్యా బోధనతో పాటు సమాజానికి ఆదర్శంగా ఉండాలని, అందుకే విశ్వ బంధుత్వ దినోత్సవం రోజున బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నానని తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడైన వ్యక్తి సంవత్సరానికి కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలన్నారు. దీనివల్ల ఆరోగ్యానికి ఏ హాని లేదు, పైగా కొత్త రక్త కణాలు ఉత్పత్తి అవుతాయన్నారు. యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని అదేవిదంగా పలు సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు." ఈ సందర్భంగా బ్రహ్మ కుమారీస్ నిర్వాహకులు రామకృష్ణను షీల్డ్ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్వకెట్,మాజీ మండల విద్యాధికారి అంజయ్య,బికె అన్నపూర్ణ, బికె రాధిక,ఆదర్శ జిమాక్స్ కాలనీ అధ్యక్షులు యేసయ్య,బికె జగదీశ్వర్,బి కె రాజవర్ధన్ రెడ్డి,వైద్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రక్త దానం చేసిన రామకృష్ణ ను ప్రజా ప్రతినిధులు,మండల విద్యాధికారి శంకర్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు రాజశ్రీ,పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,తల్లి దండ్రులు మరియు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# పాపన్నపేట ఎఫ్ సి ఐ గోదాం ఇంచార్జి ఇష్టారాజ్యం

## - గడువు ముగుస్తున్న రేషన్ డీలర్లకు పంపిణీ చేయని పిడిఎస్ బియ్యం...!!
## - గ్రామాలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రేషన్ డీలర్లు



పాపన్నపేట ఆగస్టు25, (విజన్ ఆంధ్ర); కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలువు రేషన్ కార్డులు కలిగిన లబ్ధిదారులకు ఆగస్టు,సెప్టెంబర్,అక్టోబర్ మూడు నెలల బియ్యాన్ని పంపిణీ చేయాలని రేషన్ డీలర్ లను ఆదేశించినప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఇప్పటి వరకు కొన్ని గ్రామాలకు చెందిన రేషన్ డీలర్లకు బియ్యం పంపిణీ కాక పోవటంతో రేషన్ కార్డు దారులు ఆకలితో అలమటిస్తున్నారు. పాపన్నపేట మండల కేంద్రంలో (ఏంఎల్ఎస్ పాయింట్)ఎఫ్ సి ఐ ఉంది.ఇక్కడి గోదాం నుండి పాపన్నపేట, టేక్మాల్ మండలాలకు చెందిన రేషన్ డీలర్లకు బియ్యం పంపిణీ జరుగుతుంది.కాగా మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీకి ప్రభుత్వం ఆగస్టు 31 తేదీ లోగా బియ్యం పంపిణీ చేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారులు సూచించినప్పటికీ ఇక్కడ పని చేస్తున్న గోదాం ఇంచార్జి నరసింహా రావు మాత్రం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తూ, తమకు నచ్చిన గ్రామాలకు చెందిన రేషన్ డీలర్లకు బియ్యాన్ని సరఫరా చేస్తున్నారని కొందరు రేషన్ డీలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గడువు సమీపిస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో బియ్యాన్ని తమ షాపులకు పంపిణీ చేయకపోవటంతో తాము గ్రామాలలో రేషన్ కార్డు దారుల నుండి ఆగ్రహానికి గురవుతున్నారని డీలర్లు తెలిపారు.ఇదంతా ఒకవంతు కాగా,లారీలలో వచ్చిన బియ్యాన్ని గోదాం ఇంచార్జి బియ్యం బస్తాలను తూకం వేయకుండానే తమ తమ షాపులకు పంపిణీ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.దీనితో 50కిలోలు ఉండాల్సిన ఒక్కో బియ్యం బ్యాగులో ఒక కిలో నుండి రెండు కిలోల వరకు బియ్యం తక్కువగా వస్తున్నాయని డీలర్లు అవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు స్పందించి రేషన్ డీలర్లకు సకాలంలో,బియ్యం తూకం వేసి పంపించాలని కోరుతున్నారు. ఈవిషయమై పాపన్నపేట గోదాం ఇంచార్జి నరసింహా రావు ను వివరణ కోరగా ఇందులో తమ పొరపాటు ఏం లేదని వివరణ ఇచ్చారు.

# విద్యార్థి పట్ల కర్కశత్వం చూపిన ఆర్యభట్ట స్కూల్

## - వార్డెన్, యాజమాన్యంపై కేసు నమోదు - ఎస్సై మహేందర్ రెడ్డి.



తొర్రూరు ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర) తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని ఆర్యభట్ట స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న హిమాన్ష్ శనివారం రాత్రి ఎలకల మందుతాగి,ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని, ఆర్యభట్టస్కూల్ ,యాజమాన్యం వార్డెన్ పై,విద్యార్థి తండ్రి రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు,విద్యార్థి, పట్ల,పాఠశాల, వార్డెన్, మరియు, యాజమాన్యం, కర్కశంగా, వ్యవహరించినట్లు వచ్చిన, ఆరోపణలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం హిమాంశు వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో అతని ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై సమగ్రంగా,విచారణజరిపి,ఘటనకుగలపూర్తి,కారణాలు, బాధ్యుల పాత్రపై ఆధారాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తు అనంతరం చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని,ఎస్సై. మహేందర్ రెడ్డి తెలిపారు.

# ఓటరు జాబితా సవరణపై బీజేపీ కార్యశాల

## --హడావుడిగా ఆసుపత్రి ప్రారంభం..
## - తెరుచుకోని హాస్పిటల్
## - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే
## - డాక్టర్ పగడాల కాళీప్రసాద్‌రావు



పరకాల విజన్ ఆంధ్ర, ఆగస్టు 246: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎ×ఐ) రెండో దశ కార్యక్రమంలో భాగంగా సోమవారం పరకాల బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ బీజేపీ అసెంబ్లీ కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీప్రసాద్‌రావు, SIR హనుమకొండ జిల్లా ప్రముఖ్ రావు అమరేందర్‌రెడ్డి,రాష్ట్ర నాయకులు సిరంగి సంతోష్‌కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కాళీప్రసాద్‌రావులి మాట్లాడుతూ దేశ, రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు.

పరకాలలో ప్రభుత్వ ఆసుపత్రిని హడావుడిగా ప్రారంభించారని, ముఖ్యమంత్రి ప్రారంభించిన ఆసుపత్రి ప్రస్తుతం మూతపడే పరిస్థితికి చేరిందని ఆరోపించారు. ఆసుపత్రి ప్రస్తుత పరిస్థితిని ప్రజలు స్వయంగా సందర్శించి అక్కడ జరిగిన అభివృద్ధిని పరిశీలించాలని కోరారు. ప్రజలకు అన్యాయం జరిగితే బీజేపీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి సభకు అన్ని పార్టీల నాయకులను ఆహ్వానించాల్సి ఉండగా, పలువురు నాయకులను అరెస్టు చేసి కార్యక్రమం నిర్వహించడం సరికాదని ఆరోపించారు. ఆసుపత్రి ప్రారంభం సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల ఆధారంగా పాలన సాగిస్తోందని విమర్శించిన కాళీప్రసాద్‌రావు, హైదరాబాద్ భూములపై కన్నేసిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 22—ా నిబంధనల పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ముందుగా పరకాల నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వాస్తవాలు వెల్లడించాలి

బీజేపీ రాష్ట్ర నాయకుడు సిరంగి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ పరకాల ప్రభుత్వ ఆసుపత్రి విషయంలో ప్రభుత్వం ప్రజలకు వాస్తవాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పరకాలకు వచ్చిన ముఖ్యమంత్రి ఏ అభివృద్ధి పనులు చేపట్టారో ప్రజలకు స్పష్టంగా వివరించాలని ప్రశ్నించారు.

సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అన్ని పార్టీల నాయకులను ఆహ్వానించి ప్రారంభించాల్సి ఉండగా, నాయకులను అరెస్టు చేసి కార్యక్రమాలు నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.

ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై బీజేపీ పోరుబాట

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్‌రావులి హైదరాబాద్‌లో చేపట్టిన 48 గంటల నిరాహార దీక్షకు సంఘీభావంగా బీజేపీ పరకాల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు మద్దతు ప్రకటించారు.

రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల విద్యకు ఆటంకం కలగకుండా ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

విద్యార్థుల భవిష్యత్తు కోసం బీజేపీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని, ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలను పూర్తిగా చెల్లించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు.

ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి

విద్యార్థుల భవిష్యత్తు కోసం బీజేపీ పోరుబాట

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ఈ కార్యశాలలో బీజేపీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్.పి. జయంతిలాల్, దేవునూరి మేఘనాథ్, పరకాల కౌన్సిలర్లు బెజ్జంకి పూనాచారి, ఆకుల లావణ్య శ్రీధర్, మండల అధ్యక్షులు కాసగాని రాజ్‌కుమార్, ఉప్పుగల శ్రీకాంత్‌రెడ్డి, వేల్పుల రాజ్‌కుమార్, పరకాల మాజీ చైర్‌పర్సన్ మార్త రాజభద్రయ్య, నాగారం మాజీ సర్పంచ్ బాబన్న, ఓబీసీ జిల్లా అధికార ప్రతినిధి ఉడత చిరంజీవి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తక్కలపల్లి కిరణ్, పరకాల పట్టణ ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, దంచనాదుల సత్యనారాయణ, ఓబీసీ పరకాల పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పైండ్ల రంజిత్, గుడిగంటి రఘుపతి గౌడ్, ఓబీసీ మాజీ ఉపాధ్యక్షులు బాసాని సోమరాజు, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామునూరు శ్రీనివాస్, ఆత్మకూరు మాజీ అధ్యక్షులు ఇరుసాల సదానందం, సోషల్ మీడియా కన్వీనర్ మెంతుల సురేష్ పాల్గొన్నారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు దంచనాదుల కిరణ్, భయపడి రవ్వ శివప్రసాద్, సూరచందర్, గుండు ముఖేష్, గుండెబోయిన నరసయ్య, జంగిలి రాజేందర్‌రావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండాపూర్ పీహెచ్‌సీలో అలా వస్తారు.. ఇలా వెళ్తారు!

- స్టాఫ్ నర్స్ పనితీరుపై తీవ్ర విమర్శలు..
- నెలలో రెండు మూడు రోజులే విధులా?
- విధులకు హాజరుపై రికార్డుల్లో సంతకాలపై అనుమానాలు..
- రోగులతో దురుసు ప్రవర్తనపై ఫిర్యాదులు..

కొండాపూర్ విజన్ ఆంధ్ర ఆగస్టు 25 : గ్రామీణ ప్రాంత ప్రజలకుమెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ, కొండాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓ స్టాఫ్ నర్స్ పనితీరుపై వస్తున్న ఆరోపణలు విమర్శలకు తావిస్తున్నాయి. దూర ప్రాంతం నుంచి విధులకు వస్తున్న సదరు స్టాఫ్ నర్స్ నెలలో రెండు మూడు రోజులు మాత్రమే విధులకు హాజరవుతున్నారనే ఆరోపణలు మండలంలో చర్చనీయాంశంగా మారాయి.
ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారంటూ కొంతమంది రోగులు వాపోతున్నట్లు సమాచారం. నిర్దేశిత సమయానికి విధులకు హాజరు కాకపోయినా, నిత్యం విధులకు హాజరవుతున్నట్లుగా రికార్డుల్లో సంతకాలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీంతో స్టాఫ్ నర్స్ ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి పీహెచ్‌సీలో నెలకొన్నట్లు రోగులు, స్థానికులు ఆరోపిస్తున్నారు.

**-నెలలో రెండు మూడు రోజులే విధులా?**

విధులకు క్రమం తప్పకుండా హాజరు కావాల్సిన సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చే రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు పేర్కొంటున్నారు. సిబ్బంది హాజరు, విధుల నిర్వహణపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాల్సి ఉన్నప్పటికీ, ఇలాంటి ఆరోపణలు రావడం అధికారుల పర్యవేక్షణ తీరుపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఉన్నతాధికారుల అండదండలతోనే ఈ వ్యవహారం కొనసాగుతోందా? అనే అనుమానాలను కొందరు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**జిల్లా వైద్యాధికారికి నివేదిక**

ఈ వ్యవహారంపై కొండాపూర్ మండల వైద్యాధికారి అర్చనను వివరణ కోరగా, తాను ఇటీవలే బాధ్యతలు స్వీకరించానని తెలిపారు. ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్ పనితీరుకు సంబంధించిన విషయం ఇటీవలే తన దృష్టికి వచ్చిందని, సదరు స్టాఫ్ నర్స్ ఆసిఫాబాద్ నుంచి విధులకు హాజరవుతున్నారని చెప్పారు. ఈ వ్యవహారంపై జిల్లా వైద్యాధికారికి కూడా నివేదిక పంపినట్లు ఆమె వెల్లడించారు.

**విధులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎప్పుడు?**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గ్రామీణ ప్రజలకు అత్యంత కీలకమైన వైద్య కేంద్రాలు. ఇలాంటి చోట సిబ్బంది హాజరు, విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని స్థానికులు కోరుతున్నారు. స్టాఫ్ నర్స్‌పై వస్తున్న ఆరోపణలపై హాజరు రిజిస్టర్లు, బయోమెట్రిక్ వివరాలు, విధుల షెడ్యూల్, రోగుల ఫిర్యాదులను పరిశీలించి సమగ్ర విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో వాస్తవాలను ప్రజలకు వెల్లడించి అనుమానాలకు తెరదించాలని స్థానికులు కోరుతున్నారు.



## గవర్నర్ కు వీడ్కోలు పలికిన కలెక్టర్, సీ.పీ

నిజామాబాద్, ఆగస్టు 25 :(విజన్ ఆంధ్ర)నిజామాబాద్ జిల్లా పర్యటనకు హాజరై కార్యక్రమాలు ముగించుకుని తిరుగు ప్రయాణం అయిన రాష్ట్ర గవర్నర్ సి.శివ ప్రతాప్ శుక్లాకు జిల్లా ఉన్నతాధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని హెలిప్యాడ్ వద్ద కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తదితరులు గవర్నర్ కు వీడ్కోలు పలికారు. గవర్నర్ వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ ఉన్నారు.

## గ్రామీణ పాఠశాల స్థాయిలో విద్యార్థులను ప్రోత్సహించాలి..

### బిమెదక్ మండల విద్యాధికారి శంకర్

మెదక్ ఆగస్టు 25, (విజన్ ఆంధ్ర); గ్రామీణ స్థాయిలో విద్యార్థులను ప్రోత్సహించి జిల్లా రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడా పోటీల్లో సత్తా చాటించాలని మెదక్ మండలం విద్యాధికారి,
న్యూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శంకర్ అన్నారు.మంగళవారం మెదక్ లో నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయుల కాంప్లెక్స్ మీటింగ్‌లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శంకర్ మాట్లాడుతూ.. చదువుతోపాటు క్రీడలలో కూడా విద్యార్థులు సత్తె చాటలని ఆయన అన్నారు. క్రీడల వల్ల శారీరకంగా మానసికంగా దృఢశీగా ఉంటారని ఆయన అన్నారు. ఎస్జిఎఫ్ సెక్రటరీ నాగరాజు, ఫిజికల్ డైరెక్టర్ మాధవరెడ్డి, మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి, క్రీడలు విద్యా రంగాల్లో వారిని ముందుకు తీసుకెళ్లేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్, డిఆర్పిలు రవి, దేవానంద్, మైపాల్, వెంకటకృష్ణ , వివిధ మండలాల



నుండి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నెన్నెలలో ఘనంగా వన మహోత్సవం

బెల్లంపల్లి ఆగస్ట్ 25 విజన్ ఆంధ్ర :పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా నెన్నెల గ్రామ సర్పంచ్ ఎండీ ఇబ్రహీం ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇబ్రహీం మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పర్యావరణ పరిరక్షణతోనే భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. "మొక్కలను నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం.. భావితరాలకు పచ్చని భవిష్యత్తును



అందిద్దాం" అనే నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఆర్ఓ శ్రీనివాస్, ఎంపీడీఓ పూర్ణచంద్రరావు, ఎఫ్ఆర్ఓ దయాకర్, ఎంపీఓ శ్రీనివాస్, డీఆర్ఓ ప్రవీణ్, ఏపీఓ నరేష్, ఈసీ స్వామి, ఎస్ఓ కవిత, పంచాయతీ కార్యదర్శి సురేష్, వార్డు సభ్యులు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

---

# సర్పంచ్ ఆధ్వర్యంలో హరితహారం చెట్లు 50కి పైగా చెట్లు తొలగింపు..



కొండాపూర్ విజన్ ఆంధ్ర ఆగస్టు 25 : కొండాపూర్ మండల పరిధిలోని మన్నాన్పల్లి గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా నాటిన హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నాటిన పచ్చని చెట్లకు రక్షణ కల్పించాల్సిన సమయంలో, గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో 50కి పైగా విలువైన చెట్లు తొలగించారనే ఆరోపణలు మన్నన్‌పల్లి గ్రామంలో తీవ్ర చర్చకు దారితీశాయి. విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్నాయనే కారణంతో సర్పంచ్ చెట్లను తొలగించారని గ్రామస్తులు ఆరోపిస్తుండగా, చెట్ల తొలగింపునకు అధికారిక అనుమతులు ఉన్నాయా? సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చారా? అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.
గ్రామ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను క్షేత్రస్థాయిలో నిరంతరం పరిశీలించాల్సిన టెక్నికల్ అసిస్టెంట్ విధుల నిర్వహణపై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామాన్ని నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారి అమావాస్య--పున్నమి మాదిరిగా అప్పుడప్పుడు మాత్రమే గ్రామానికి వస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.
అదేవిధంగా మండలంలోని దూర ప్రాంత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఏపీఓ కూడా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయడంలో విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారులు సమయానికి పరిశీలించి ఉంటే, సర్పంచ్ ఆధ్వర్యంలో హరితహారం ద్వారా పెంచిన

- విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్నాయనే సర్పంచ్ చెట్ల తొలగింపు..
- అధికారుల అనుమతి లేకుండానే చెట్ల నరికివేత జరిగిందా?
- ఏపీవో ,టెక్నికల్ అసిస్టెంట్ పై గ్రామస్తుల అనుమానాలు

పెద్ద చెట్లను ఇంత భారీగా తొలగించే పరిస్థితి వచ్చేదా? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

– సర్పంచ్ పాత్రపై విచారణకు డిమాండ్

హరితహారం చెట్ల పెంపకం, సంరక్షణకు సంబంధించి బాధ్యత వహించాల్సిన గ్రామ పంచాయతీ, సర్పంచ్ చెట్ల తొలగింపు సమయంలో తీసుకున్న నిర్ణయాలపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. 50కి పైగా చెట్లు తొలగించారనే ఆరోపణలు నిజమైతే, వాటిని తొలగించేందుకు సర్పంచ్‌కు అధికారిక అనుమతులు ఉన్నాయా? ఉన్నట్లయితే ఎవరు ఇచ్చారు? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.
విద్యుత్ వైర్లకు చెట్లు అడ్డుగా ఉంటే వాటిని పూర్తిగా తొలగించకుండా కొమ్మల కత్తిరింపు, ప్రత్యామ్నాయ మార్గాలు, విద్యుత్ భద్రత చర్యలు వంటి పరిష్కారాలను ఎందుకు చేపట్టలేదని వారు ప్రశ్నిస్తున్నారు. హరితహారం పేరుతో నాటిన చెట్లను పెంచి పెద్దవి చేసిన తర్వాత సర్పంచ్ ఆధ్వర్యంలో తొలగించడం వల్ల ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ లక్ష్యానికే విఘాతం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

మన్నన్‌పల్లి గ్రామంలో తొలగించిన చెట్ల సంఖ్య, వాటి వివరాలు, తొలగింపునకు సంబంధించిన అనుమతులు, సర్పంచ్ తీసుకున్న నిర్ణయం, విద్యుత్ శాఖ అధికారుల సూచనలు, ఎన్ఆర్ఈజీఎస్ అధికారుల పర్యవేక్షణ తదితర అంశాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. హరితహారం చెట్లను సంరక్షించాల్సిన సమయంలో సర్పంచ్ ఆధ్వర్యంలోనే ఈ పరిస్థితి ఏర్పడిందా? లేక నిబంధనలకు విరుద్ధంగా చెట్ల తొలగింపునకు మరెవరైనా సహకరించారా? అన్నది విచారణలో తేలాల్సి ఉంది. ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి పెంచిన హరితహారం చెట్లను ధ్వంసం చేసిన ఘటనపై నిజానిజాలను వెలికితీసి, సర్పంచ్‌తో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మన్నన్‌పల్లి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



## పారదర్శకంగా డబుల్ ఇళ్ల కేటాయింపు

### - లక్కీడ్రా పద్ధతిన ఎంపిక

మందమర్రి, ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్కే గార్డెన్స్ వేదికగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులను లక్కీ డ్రా పద్ధతిన ఇండ్లు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ఎగ్గడి భాస్కర్,మందమర్రి మున్సిపల్ కమిషనర్ రాయలింగు,తహసిల్దార్ సతీష్ కుమార్,ఇందిరమ్మ ఇండ్ల పిడి బన్సీలాల్ పాల్గొన్నారు.

## ‘పచ్చదనంతో సమతుల్య వాతావరణం’

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మందమర్రి, ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర ) : పచ్చదనాన్ని కాపాడడం ద్వారా సమతుల్య వాతావరణాన్ని మనం నిర్మించుకోవచ్చని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బొక్కల గుట్ట గాంధారి వనంలో వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్,జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య,జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, క్యాతన్ పల్లి మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ లతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటి నీరు పోశారు. జిల్లాకు నిర్దేశించిన 41 లక్షల మొక్కల లక్ష్యాన్ని దాదాపు 80 శాతం పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు.



# పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులను ఐటీఐల్లో విలీనం చేయొద్దు

- శివ్వంపేట పాలిటెక్నిక్ కళాశాల ఎదుట విద్యార్థుల ఆందోళన
- జీవో నంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్
- ధర్నాకు సంఘీభావం తెలిపిన మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి

చౌటకూర్ ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర): పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులను ఐటీఐల్లో విలీనం చేయాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం శివ్వంపేట పాలిటెక్నిక్ కళాశాల ఎదుట విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ ధర్నాకు తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి హాజరై పూర్తి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మఠం భిక్షపతి మాట్లాడుతూ, పాలిటెక్నిక్ కోర్సులను ఐటీఐల్లో విలీనం చేయడం వల్ల వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి, రైతు కుటుంబాల పిల్లలు సాంకేతిక విద్య ద్వారా ఉద్యోగావకాశాలు పొందేందుకు పాలిటెక్నిక్ ఒక గొప్ప వేదికని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 97ను తక్షణమే ఉపసంహరించుకుని, పాలిటెక్నిక్ విద్యా విధానాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు కొద్ది రోజులుగా నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు.?ప్రభుత్వం జీవో 97ను రద్దు చేసేవరకు తమ




పోరాటం ఆగదని విద్యార్థులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోసానిపల్లి శ్రీనివాస్, వెండికోల్ మాజీ ఎంపీటీసీ భూమయ్య, నాయకులు పరమేష్, శ్రీశైలం, హర్షద్, మహేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

### - పేద విద్యార్థులకు అండగా నిలవాలి : మండల విద్యాధికారి రవిందర్ రాజు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఆగస్టు 26: యూత్ ఫర్ సేవా, ఓ సాఫ్ట్వేర్ సంస్థ ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేశారు. మంగళవారం ఉదయం పాఠశాల ఆవరణలో కూకట్ పల్లి మండల విద్యాధికారి రవీందర్ రాజు ఆధ్వర్యంలో

సుమారు 400 విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. ఈ సందర్బంగా ఎం ఈ ఓ రవీందర్ రాజా మాట్లాడుతూ పేద మధ్యతరగతి చెందిన విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాల విద్యార్థులకు చేయితనందించడం అభినందనీయమన్నారు. యూత్ సామాజిక సేవా కార్యక్రమంలో ముందుండి పేద విద్యార్థులకు అండగా నిలవాలని ఆయన కోరారు. స్వచ్ఛంద సంస్థల అందించే సహకారంతో



ప్రభుత్వ పాఠశాలలను ఉత్తమంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా ప్రతినిధులు, సాఫ్ట్ ప్రతినిధులు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో విస్తృతంగా వన మహోత్సవం

మహబూబ్‌నగర్ : వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ స్థాయిలో మొక్కలు నాటడంతో పాటు నీటి, మట్టి సంరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నట్లు జోగులాంబ, యాదాద్రి సర్కిల్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శివాల రాంబాబు తెలిపారు.

మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అప్పన్నపల్లి గ్రామంలో టీబీ ఆసుపత్రి మార్గం పక్కన నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కన్సర్వేటర్ రాంబాబు మాట్లాడుతూ, వన మహోత్సవంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్, పెర్కొలేషన్ ట్యాంకులు, మినీ పెర్కొలేషన్ ట్యాంకులు, చెక్‌డ్యామ్‌లు తదితర నీటి, మట్టి సంరక్షణ నిర్మాణాలను చేపడుతున్నట్లు తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు నేల కోతను అరికట్టేందుకు ఈ నిర్మాణాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంతో పాటు ఫారెస్ట్ కాంప్లెక్స్‌లోనూ భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ మున్సిపల్ ప్రాంతాల్లో కూడా మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు.

- మాస్ ప్లాంటేషన్ కార్యక్రమంలో ఒక్కరోజే 70 వేల మొక్కలు నాటిన ప్రజలు, మహిళా సంఘాలు, ఎన్‌జీవోలు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు
- మొక్కలు నాటడం తో పాటు నీటి సంరక్షణ కార్యక్రమ పనులు
- జోగులాంబ, యాదాద్రి సర్కిల్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శివాల రాంబాబు

అన్ని ప్రభుత్వ శాఖల సమిష్టి భాగస్వామ్యం

వన మహోత్సవం కేవలం అటవీ శాఖకు మాత్రమే పరిమితమైన కార్యక్రమం కాదని, అన్ని ప్రభుత్వ శాఖల సమిష్టి భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నామని కన్సర్వేటర్ రాంబాబు తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ, మున్సిపాలిటీలు, పరిశ్రమల శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలు కూడా విస్తృతంగా భాగస్వాములవుతున్నాయని చెప్పారు. సాధారణంగా నిర్వహించే వన మహోత్సవ కార్యక్రమాలకు అదనంగా ఈ ఏడాది భారీ స్థాయిలో మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు.

తన పరిధిలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. పలువురు ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులు, ఇతర జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని చెప్పారు.

ఉమ్మడి జిల్లాల్లో లక్షలాది మొక్కలు

మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక్కరోజే దాదాపు 70 వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు శివాల రాంబాబు తెలిపారు. ఇందులో అటవీ శాఖతో పాటు గ్రామీణాభివృద్ధి శాఖ, మున్సిపాలిటీలు తమ పరిధిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటుతున్నాయని చెప్పారు.

అదేవిధంగా గద్వాల జిల్లాలో సుమారు 32 వేల మొక్కలు, నారాయణపేట జిల్లాలో సుమారు 7 వేల మొక్కలు, వనపర్తి జిల్లాలో 15 వేలకుపైగా మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు.

మొక్కలు నాటడమే కాదు.. సంరక్షణ కూడా ముఖ్యం

వన మహోత్సవ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని కన్సర్వేటర్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ప్రజలందరూ వన మహోత్సవంలో భాగస్వాములై మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పి. శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇస్రా నాయక్, డిప్యూటీ రేంజ్ అధికారి ఎం.డి. జకిరుద్దీన్, అటవీ శాఖ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

సారంగాపూర్ ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర) : నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల మంగళవారం సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణను, వివిధ విభాగాలను ఆమె పరిశీలించి, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతి, మరియు నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై ఎస్పీ స్థానిక పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులు, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వారికి త్వరితగతిన న్యాయం అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ డా. జి. జానకి షర్మిల మాట్లాడుతూ– "ప్రజలకు రక్షణ కల్పించడమే పోలీసుల మొదటి ప్రాధాన్యత. రాత్రి పూట పెట్రోలింగ్‌ను మరింత ఉధృతం చేయాలి. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదు" అని హెచ్చరించారు. అంతేకాకుండా, గంజాయి, సైబర్ నేరాలు మరియు రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్, నిర్మల్ రూరల్ సీఐ కృష్ణ, సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# 16 ఏళ్లలోపు పిల్లలకు సామాజిక మాధ్యమాలపై నిషేధం విధించాలి

**- సీఎం రేవంత్‌రెడ్డికి బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ విజ్ఞప్తి**



అక్కన్నపేట, ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర): 16 ఏళ్లలోపు చిన్నారులు సామాజిక మాధ్యమాలను వినియోగించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించాలని బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ సంఘ సేవకుడు వలస సుభాష్ చంద్రబోస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

అక్కన్నపేటలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ మాసంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కులపై ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సదస్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

స్మార్ట్‌ఫోన్, సామాజిక మాధ్యమాల అధిక వినియోగం నేటి తరం పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది విద్యార్థులు మద్యం, సిగరెట్లకు అలవాటు పడటంతో పాటు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడుతున్నారని అన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు, హానికరమైన డిజిటల్ కంటెంట్ యువతను తప్పుదారి పట్టిస్తున్నాయని పేర్కొన్నారు.

మితిమీరిన మొబైల్ వినియోగంతో నిద్రలేమి, కంటి చూపు సమస్యలు, ఏకాగ్రత లోపం, నిరుత్సాహం వంటి సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. హింసాత్మక కంటెంట్, అపరిచితులతో పరిచయాలు, సైబర్ వేధింపులు చిన్నారుల భద్రతకు తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని అన్నారు. చదువును నిర్లక్ష్యం చేయడం, చెడు సావాసాలకు గురికావడం, తల్లిదండ్రులు, పెద్దల మాట వినకుండా ఎదురు తిరిగే మనస్తత్వం వంటి సమస్యలు కూడా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

తల్లిదండ్రులు పిల్లలకు ఫోన్ ఇచ్చి వదిలేయకుండా వారి స్క్రీన్ సమయం, ఆన్‌లైన్ కార్యకలాపాలపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. ఉపాధ్యాయులు తరగతి గదుల్లో మొబైల్ వినియోగాన్ని నియంత్రించడంతో పాటు విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణను పెంపొందించాలని కోరారు.

విద్యార్థులు, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు, హానికరమైన డిజిటల్ కంటెంట్‌పై ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. సాంకేతిక పరిజ్ఞానం పిల్లల జ్ఞానాన్ని పెంచే సాధనంగా ఉండాలి తప్ప వారి జీవితాలను నాశనం చేసే వ్యసనంగా మారకూడదన్నారు.

కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పిల్లల కోసం తీసుకున్న చర్యలు ఆదర్శంగా ఉన్నాయని పేర్కొన్న ఆయన, తెలంగాణలోనూ చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో ప్రత్యేక చట్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో న్యాయవాది జేరిపోతుల కిరణ్ కుమార్, నర్రా రాజిరెడ్డి, కొమ్ముల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భూములను 22-ఏలో నిషేధిస్తే.. ప్రజలు నిన్ను నిషేధిస్తారు

- కుత్బుల్లాపూర్ 22--ఏ భూములపై హరీష్ రావు గర్జన
- సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరపాలి.. తప్పు చేసిన వారిని శిక్షించాలి
- సెప్టెంబర్ 7లోపు భూములను 22--ఏ నుంచి తొలగించాలి.. లేకుంటే 'చలో అసెంబ్లీ'
- 22--ఏ బాధితులకు అండగా ఉంటాం.. సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం: ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్
- భూ సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.. అవినీతి, లంచగొండితనం పెరిగిపోయాయి: శంభీపూర్ రాజు
- ప్రజల హక్కులను హరిస్తే పోరాటం ఆపేది లేదు.. దళారులను నమ్మి మోసపోవద్దు: నేతల స్పష్టీకరణ

కుత్బుల్లాపూర్, ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చట్టబద్ధంగా ఉన్న భూములను 22--ఏ నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆరోపించారు. ప్రజల భూములను 22--ఏలో నిషేధిస్తే.. ప్రజలు ప్రభుత్వాన్నే నిషేధిస్తారని ఆయన హెచ్చరించారు. భూ సమస్యపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించి, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. షాపూర్‌నగర్‌లోని ఎం.జే. గార్డెన్స్‌లో మంగళవారం బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్ అధ్యక్షతన 22--ఏ బాధిత భూ యజమానుల అవగాహన, ఆవేదన సమావేశం నిర్వహించారు. సమావేశానికి హరీష్ రావుతో పాటు ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, గోరేటి వెంకన్న, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

**22--ఏ అంటే కుటుంబ భవిష్యత్తుపై తాళం**

ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి కష్టపడి సంపాదించిన డబ్బుతో భూములు కొనుగోలు చేసి, చట్టబద్ధమైన పత్రాలతో ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్న ప్రజల భూములను అకస్మాత్తుగా 22--ఏ జాబితాలో చేర్చడం దారుణమన్నారు. 22--ఏలో భూమి చేరితే విక్రయాలు, రిజిస్ట్రేషన్లు, బ్యాంకు రుణాలు పొందడం వంటి వ్యవహారాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. పిల్లల చదువులు, వివాహాలు, వైద్య ఖర్చులు, వ్యాపార అవసరాల కోసం తమ ఆస్తులను వినియోగించుకోలేక బాధితులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. "22--ఏ అనేది కేవలం ఒక నంబర్ కాదు.. ఒక కుటుంబ భవిష్యత్తుపై పడే తాళం" అని హరీష్ రావు వ్యాఖ్యానించారు.

**ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**

కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వల్ల హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని భూములు, ఆస్తుల విలువలు దెబ్బతిన్నాయని హరీష్ రావు విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో భూముల విలువలు పెరిగాయని, ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయాలతో ఆస్తుల విలువలు పడిపోతున్నాయని ఆరోపించారు. 22--ఏ నిషేధిత భూముల జాబితాను ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచకుండా ఎందుకు ఉంచుతున్నారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. భూ వ్యవహారాల్లో ప్రభుత్వం తప్పు చేయలేదని భావిస్తే సంబంధిత శాఖపై విచారణకు సిద్ధపడాలని సవాల్ చేశారు.

**సెప్టెంబర్ 7లోపు పరిష్కరించాలి**

22--ఏ జాబితాలో చేర్చిన అర్హులైన భూములను సెప్టెంబర్ 7వ తేదీలోపు నిషేధిత జాబితా నుంచి తొలగించాలని హరీష్ రావు ప్రభుత్వానికి గడువు విధించారు. నిర్దేశిత గడువులోగా సమస్య పరిష్కారం కాకపోతే బాధితులు, రైతులు, ప్రజలతో కలిసి భారీ స్థాయిలో 'చలో అసెంబ్లీ' కార్యక్రమం నిర్వహిస్తామని ప్రకటించారు. అసెంబ్లీ లోపల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, బయట పార్టీ శ్రేణులు ప్రజల తరపున పోరాటాన్ని ఉధృతం చేస్తాయని తెలిపారు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

**బాధితులకు అండగా ఉంటాం: కే.పీ. వివేకానంద్**

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని 22--ఏ బాధిత భూ యజమానులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. అర్హులైన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తామని చెప్పారు. బాధితులకు న్యాయం జరిగే వరకు సమస్యను వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. భూ యజమానుల సమస్యలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్ పాలనపై శంభీపూర్ రాజు ధ్వజం**

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో భూ సమస్యలు మరింత సంక్లిష్టంగా మారాయని ఆరోపించారు. 22--ఏ, భూ సెటిల్‌మెంట్ల పేరుతో అవినీతి, లంచగొండితనం పెరిగిపోయిందని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పేదల కోసం అమలు చేసిన పథకాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం పేదల ఇళ్ల విషయంలో ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు.

**దళారులను నమ్మి డబ్బులు చెల్లించొద్దు**

22--ఏ సమస్యను పరిష్కరిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మి ఎవరూ డబ్బులు చెల్లించి మోసపోవద్దని బీఆర్ఎస్ నేతలు బాధితులకు సూచించారు. అధికారిక ప్రక్రియ ద్వారానే సమస్య పరిష్కారానికి ప్రయత్నించాలని, అనుమానాస్పద వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజల భూములు, ఆస్తుల హక్కులను కాపాడేందుకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని నేతలు స్పష్టం చేశారు. సమస్య పరిష్కారం కోసం అవసరమైతే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రకటించారు. సమావేశంలో బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, 22--ఏ బాధిత భూ యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## చౌటకూర్ రైతు వేదిక వద్ద ఘనంగా వనమహోత్సవం

చౌటకూర్, ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర):మండల కేంద్రమైన చౌటకూర్ రైతు వేదిక వద్ద మంగళవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అధికారి శ్రీమతి వసంత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో విస్తృతంగా పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారానే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా గ్రామస్తులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో కే. శంకర్, మండల పంచాయతీ అధికారి ఎంపీఓ సువర్ణ, గ్రామ సర్పంచ్ పార్శల రామ్‌రెడ్డి, ఏపీవో రామ్మోహన్, టెక్నికల్ అసిస్టెంట్లు టీఏలు రమేష్, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణను కాపాడుకోవాలి

### -తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్

మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 25(విజన్ ఆంధ్ర) : తొర్రూరు మున్సిపాలిటీ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణను కాపాడుకోవాలని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం పట్టణ కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తొర్రూరు మున్సిపాలిటీ ఎప్పుడు ముందుంటుందని పచ్చదనమే పట్టణ అభివృద్ధికి నిజమైన గుర్తింపు అని అన్నారు ప్రజల సంక్షేమం మౌలిక వసతుల అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ అనే మూడు ప్రధాన లక్ష్యంతో మున్సిపాలిటీ ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రతి ఇంట ఒక మొక్క ప్రతి పౌరుడు ఒక సంరక్షుడు అనే సందేశంతో ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించి హరిత తొర్రూరు నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే సంకల్పంతో మొక్కలు మాట్లాడడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కలను నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు.

"ప్రతి ఇంటా ఒక మొక్క -- ప్రతి పౌరుడు ఒక సంరక్షకుడు" అనే సందేశంతో ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించి హరిత తొర్రూరు నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, పాఠశాల హెచ్ఎం జెల్లా లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు భూసాని జయమ్మ ఉప్పలయ్య, తూర్పాటి రవి, పేర్ల జంపన్న, మాదుగుల భవానీ లత, కిన్నెర కవిత సతీష్, ముద్దసాని సురేష్, కర్నే నాగరాజు, ధారావత్ పద్మ కిషన్, బసనబోయిన ఐలమ్మ,వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు భద్రతకు పెద్దపీట..

- ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు
- జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో డీసీపీ ఎస్. శేషాద్రిణి రెడ్డి వార్షిక తనిఖీ
- బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి
- సురక్షిత, సజావు రాకపోకలే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలి



జీడిమెట్ల, ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర): రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను మరింత కఠినంగా అమలు చేయాలని సైబరాబాద్ ట్రాఫిక్–II డీసీపీ ఎస్. శేషాద్రిణి రెడ్డి, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఆమె వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లోని వివిధ రికార్డులు, ట్రాఫిక్ కిట్ సామగ్రి, ఎన్‌ఫోర్స్‌మెంట్ వివరాలను డీసీపీ పరిశీలించారు. విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. విధుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన మార్గదర్శకాలు, సూచనలు చేశారు.

**- వాహనాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి**

పోలీస్‌స్టేషన్ పరిసరాలతో పాటు అక్కడ ఉన్న వాహనాలను డీసీపీ పరిశీలించారు. వాహనాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు సక్రమంగా నిర్వహించి, అవసరమైన సమయంలో సమర్థంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**- బ్లాక్ స్పాట్లపై ప్రత్యేక నిఘా**

రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న అంశాలను గుర్తించి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని డీసీపీ స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రమాదకర ప్రాంతాలు, బ్లాక్ స్పాట్లను గుర్తించి రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైన ఇంజినీరింగ్ పనులను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు సురక్షితమైన, సజావైన ట్రాఫిక్ రాకపోకలు అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డీసీపీ సూచించారు. ఈ వార్షిక తనిఖీలో జీడిమెట్ల ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ వై. వెంకటేశ్వరరావు, సీఐ నర్సింగరావు, ఎస్ఐలు, జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలలో మరుగుదొడ్ల పునర్నిర్మాణం...

### విద్యార్థులు మరుగుదొడ్లను పరిశుభ్రంగా వినియోగించుకోవాలి..

### జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్..



బోధన్, ఆగస్టు25 (విజన్ ఆంధ్ర) : విద్యాశాఖ ఉన్నతాధికారులు, హైదరాబాద్ విద్యా సంచాలకులు, జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు బోధన్ పట్టణంలోని మధుమాలంచ పాఠశాలలో మరుగుదొడ్లను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి పునర్నిర్మించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి నాగయ్య తెలిపారు. విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని బోధన్ ప్రైవేట్ స్కూల్స్ అండ్ కాలేజెస్ అసోసియేషన్, ట్రస్మా 1,00,000 విరాళంగా అందించారు. అదేవిధంగా మధుమలాంచ పూర్వ విద్యార్థి జి. విద్యాసాగర్ తన తండ్రి కీర్తిశేషులు జి. సీతారామయ్య జ్ఞాపకార్థం 25,000, పూర్వ విద్యార్థి ఉదయ్ కిరణ్ మహారాజ్ 2,000, పూర్వ విద్యార్థి నాగయ్య 7,162 అందించారు. మొత్తంగా 1,34,162 వ్యయంతో విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లను పునర్నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు నాగయ్య వివరించారు. పునర్నిర్మించిన మరుగుదొడ్లను జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు మరుగుదొడ్లను సరైన పద్ధతిలో వినియోగించుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పాఠశాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో సమాజం, పూర్వ విద్యార్థులు, దాతలు అందించే సహకారం ఎంతో విలువైనదని జిల్లా విద్యాశాఖ అధికారి పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించేందుకు సహకరించిన దాతలు, పూర్వ విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ప్రతినిధులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు కిషోర్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ బోధన్ మండల అధ్యక్షులు హరికృష్ణ, కార్యదర్శి సురేష్, మాజీ జోనల్ చైర్మన్ శ్రీనివాస్, ప్రతినిధులు చక్రవర్తి, జయప్రకాష్, ఉపాధ్యాయులు నరేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్క నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

కడ్తల్ ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర) : అమనగల్లు పట్టణంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ, అటవీశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఆమనగల్--జంగారెడ్డిపల్లి రహదారికి ఇరువైపులా, ఆమనగల్ పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, వైస్ చైర్పర్సన్ గీతా ఆచారి, మున్సిపల్ కమిషనర్ రాఘువేందర్ రెడ్డి, ఆమనగల్ ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు, అటవీశాఖ డిప్యూటీ రేంజర్ ఆఫీసర్ జగన్‌మోహన్ ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతకు మొక్కలు ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పట్టణంలో పచ్చదనం పెంచేందుకు మున్సిపాలిటీ



ఆధ్వర్యంలో మరిన్ని మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ రెడ్డి, కౌన్సిలర్లు ఆంజనేయులు, సునీత ప్రశాంత్, ధోలి, పాపిశెట్టి రామకృష్ణ, రమేష్, వెంకటయ్య, మున్సిపల్ మేనేజర్ ఆంజనేయులు, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే దేశ సౌభాగ్యానికి పునాది

- పసుపు విలువ ఆధారిత ఉత్పత్తులతో రైతుల ఆదాయం పెంచాలి.
- పసుపు రైతులతో ముఖాముఖిలో రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా
- 'సునహరి మిట్టి అభియాన్', మార్కెట్ అనుసంధాన కార్యక్రమాలను ప్రారంభించిన గవర్నర్.




నిజామాబాద్, ఆగస్టు25:( విజన్ ఆంధ్ర): రైతుల సంక్షేమమే రాష్ట్ర, దేశ సంక్షేమమని రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా అన్నారు.

పసుపు సాగులో ఆధునిక సాంకేతికత, సహజ వ్యవసాయ పద్ధతులు, ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తులు, బలమైన మార్కెట్ అనుసంధానంతో రైతుల ఆదాయాన్ని పెంచాలని గవర్నర్ పిలుపునిచ్చారు. నిజామాబాద్‌లోని జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయంలో మంగళవారం పసుపు రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రైతుల సమక్షంలో "సునహరి మిట్టి అభియాన్', మార్కెట్ అనుసంధాన కార్యక్రమాలను గవర్నర్ ప్రారంభించారు. ఉత్తమ రైతు సంఘాలకు గవర్నర్ మెమెంటో లు అందించి అభినందించారు.

అనంతరం గవర్నర్ పసుపు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. నిజామాబాద్‌కు పసుపు సాగులో ప్రత్యేక గుర్తింపు ఉందని గవర్నర్ అన్నారు. సారవంతమైన నేలలు, రైతుల కష్టంతో ఈ ప్రాంతం దేశంలోని ప్రముఖ పసుపు ఉత్పత్తి కేంద్రంగా ఎదిగిందన్నారు. ఇక్కడ జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ఏర్పాటు కావడం ఈ ప్రాంత రైతుల చిరకాల ఆకాంక్షకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. ఎంపీ శ్రీ ధర్మపురి అరవింద్ ప్రత్యేక చొరవ, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆశీస్సులతో ఇది సాకారం అయ్యిందన్నారు. సాగును లాభదాయకంగా మార్చేందుకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు.

పసుపు కేవలం వ్యవసాయ ఉత్పత్తి మాత్రమే కాదని.. భారతీయ సంస్కృతి, సంప్రదాయం, ఆయుర్వేదం, ఆధ్యాత్మికత, నిత్యజీవితంతో ముడిపడిన విలువైన సంపద అని గవర్నర్ పేర్కొన్నారు. భారతదేశ వ్యవసాయ వారసత్వానికి పసుపు ప్రతీకగా నిలుస్తోందన్నారు.

భారత్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారుగా కొనసాగించడంతో పాటు.. పసుపు ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి ప్రపంచ కేంద్రంగా అభివృద్ధి చేయడమే జాతీయ పసుపు బోర్డు లక్ష్యమని గవర్నర్ అన్నారు. పసుపు పండించే రైతుకు కష్టానికి తగిన గిట్టుబాటు ధర లభించడంతో పాటు.. అంతర్జాతీయ మార్కెట్‌లో భారత పసుపుకు ప్రత్యేక గుర్తింపు లభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

రైతులకు నాణ్యత పెంపు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటకోత అనంతర నిర్వహణపై శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. బాయిలర్లు, పాలిషర్లు, చిన్నతరహా ప్రాసెసింగ్ యూనిట్లు రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు విలువ ఆధారిత ఉత్పత్తుల దిశగా దోహదపడతాయని తెలిపారు. సహజ వ్యవసాయం, ఎగుమతుల ప్రోత్సాహానికి దోహదపడే దూరదృష్టితో 'సునహరి మిట్టి అభియాన్' కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.

రసాయన ఎరువులు, ఇతర ఇన్‌పుట్లపై ఆధారపడటాన్ని తగ్గించడం ద్వారా నేల సారాన్ని కాపాడటంతో పాటు.. పర్యావరణ పరిరక్షణ, సాగు వ్యయాన్ని తగ్గించేందుకు సహజ వ్యవసాయం తోడ్పడుతుందని అన్నారు.

అవశేష రహిత, నాణ్యమైన పసుపుకు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని.. నాణ్యతకు ప్రాధాన్యమిస్తే రైతులకు మెరుగైన ధరలు లభించడంతో పాటు విదేశీ మార్కెట్లకు చేరుకునే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. మార్కెట్ అనుసంధాన కార్యక్రమాలు రైతులను నేరుగా దేశంలోని ప్రముఖ ఎగుమతిదారులతో అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తాయని గవర్నర్ అన్నారు. మార్కెట్ అవసరాలు, నాణ్యతా ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు.. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు మార్గదర్శకత్వం అందించాలని సూచించారు.

రైతులు, శాస్త్రవేత్తలు, ఎగుమతిదారులు, పరిశ్రమలు, ప్రభుత్వాలు సమష్టిగా పనిచేస్తే భారత పసుపును ఆసియా, యూరప్, అమెరికా మార్కెట్లలో మరింత బలోపేతం చేయవచ్చని గవర్నర్ అన్నారు.

రైతులు కేవలం పంట ఉత్పత్తిదారులు మాత్రమే కాదని.. దేశ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని గవర్నర్ పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే దేశ సౌభాగ్యానికి పునాది అన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని, నాణ్యమైన పంటను పండిస్తూ, సమష్టి మార్కెటింగ్ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు.

"అన్నదాత సుఖీభవ" స్ఫూర్తితో రైతు సంపన్నుడిగా, నేల ఆరోగ్యంగా, ప్రపంచ మార్కెట్‌లో భారత్ అగ్రగామిగా నిలిచే వ్యవసాయ వ్యవస్థను నిర్మించాలి అని గవర్నర్ ఆకాంక్షించారు. ఎంపీ శ్రీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ ఈ ప్రాంత పసుపు

రైతుల నాలుగు దశాబ్దాల కలను నిజామాబాద్ కేంద్రంగా జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుతో కేంద్రం నెరవేర్చిందన్నారు. బోర్డు ఏర్పాటు తో పసుపు రైతులకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూరుతుందన్నారు. పసుపు

క్వింటాలు ఇచ్చే రేటు గతం కంటే పెరిగిందన్నారు.

గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం దాన కిషోర్, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, నగర మేయర్ ఉమారాణి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పి. రాకేష్ రెడ్డి, జాతీయ పసుపు బోర్డు కార్యదర్శి భవానీ , నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య లు పాల్గొన్నారు.




## దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

మందమర్రి,ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర) : గద్దె రాగడి పద్మావతి కాలనీలోని ఓ ఇంట్లో దొంగతనానికి పాల్పడిన సిరికొండ శంకర్ ను అరెస్ట్ చేసినట్లు రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై జాడి శ్రీధర్ తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. రెడ్డిమల్ల శోభారాణి ఆమె భర్త ఈ నెల 20 న ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్ళి 24 న తిరిగి వచ్చి చూడగా ప్రధాన ద్వారం తెరిచి ఉంచడాన్ని గమనించి దొంగతనం జరిగినట్లుగా భావించారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో రెడ్డిమల్ల శోభారాణి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. దర్యాప్తులో భాగంగా 25 మంగళవారం గద్దె రాగడిలో వాహన తనిఖీలు చేపడుతున్న క్రమంలో అనుమానస్పదంగా కనిపించిన శంకర్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. దొంగిలించిన బంగారం,వెండినీ విక్రయించి వ్యక్తిగత అవసరాలకు వినియోగించినట్లుగా నిందితుడు ఒప్పుకున్నట్లు చెప్పారు.

## సులభతరంగా బాధితులకు రక్తదాన సేవలు

**-యాప్ లో రిజిస్టర్ అయిన వారికి ఎక్కడినుండి అయినా రక్తదాన సరఫరా**

నిజామాబాద్, ఆగస్టు25:( విజన్ ఆంధ్ర ) : రక్తం కావాలంటే ఇక వాట్సాప్‌లో వెతకాల్సిన అవసరం లేకుండా సులభతరంగా బాధితులకు రక్తదాన సేవలను అందిస్తున్నట్లు వైద్యో యాప్ నిర్వాహకులు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ మిను స్పందన,గుండె శస్త్రా చికిత్స నిపుణులు డాక్టర్ కార్తీక్ వల్లల మాట్లాడుతూ, యాక్సిడెంట్, ఆపరేషన్ లేదా ప్రసవ సమయంలో అత్యవసరంగా రక్తం అవసరమైనప్పుడు డోనర్ కోసం సోషల్ మీడియాలో వెతకడం చాలా కష్టంగా ఉంటుందని ముఖ్యంగా అరుదైన బ్లడ్ గ్రూపులకు ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా వైద్యో యాప్ లో "బ్లడ్ కనెక్ట్ " సేవను ప్రారంభించారు. పేషెంట్ యాప్‌లో బ్లడ్ గ్రూప్, అవసరమైన యూనిట్లతో బ్లడ్ రిక్వెస్ట్ అని పెట్టగానే, అదే బ్లడ్ గ్రూప్‌కు చెందిన రిజిస్టర్ అయిన డోనర్లకు సమాచారం వెళ్తుందన్నారు.స్పందించిన డోనర్ వివరాలను పేషెంట్‌కు అందిస్తామన్నారు.బ్లడ్ కనెక్ట్ పేషెంట్లకు పూర్తిగా ఉచితంగా ఒక సామాజిక సేవగా అందిస్తున్నామన్నారు.వైద్యో లో డాక్టర్ అపాయింట్‌మెంట్స్, డాక్టర్ సెర్చ్‌తో పాటు హోమ్ హెల్త్‌కేర్, ఫిజియోథెరపీ, నర్సింగ్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో ఆపరేషన్స్ మేనేజర్ డాక్టర్ . మోనిష్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ వంశీ సల్ల లు పాల్గొన్నారు.




## మంచిప్ప రిజర్వ్ ఫారెస్ట్‌లో ఘనంగా వన మహోత్సవం

నిజామాబాద్, ఆగస్టు25:( విజన్ ఆంధ్ర) : వనమహోత్సవం సందర్భంగా నిజామాబాద్ అటవీ శాఖ అధ్వర్యంలో మాంచిప్ప రిజర్వ్ ఫారెస్ట్‌లోని కంపార్ట్మెంట్ నం. 180, మల్లారం బిట్, మల్లారం సెక్షన్, నిజామాబాద్ నార్త్ రేంజ్ పరిధిలో మొక్కల నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవనీయులైన డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ (ఐఎఫ్ఎస్), ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ (శ్రీమా), ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (శ్రీ=ా), నిజామాబాద్ నార్త్ పాటు అటవీ శాఖ సిబ్బంది హాజరయ్యారు. అలాగే మాల్యాపూర్, మల్లారం, గాంధీనగర్, ధర్మారం మరియు చక్రధర్ నగర్ గ్రామాల సర్పంచ్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రామా మల్లారం మరియు సెయింట్ జేవియర్ స్కూల్, నిజామాబాద్ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా మొక్కలు నాటి, వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమం ద్వారా హరితవనం పెంపొందించడం, అడవుల పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం, ముఖ్యంగా విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతను పెంపొందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత కల్పించారు. వనమహోత్సవం మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు అటవీ శాఖ సిబ్బందికి అటవీ శాఖ కృతజ్ఞతలు తెలియజేసింది.

# ప్రతి ఒక్కరూ వనమహోత్సవంలో భాగస్వాములు కావాలి



– ప్రిన్సిపాల్ కె. వీరస్వామి ఘనంగా వన మహోత్సవం నెల్లికుదురు:

మహబూబాబాద్ బ్యూరో ఆగష్టు 25(విజన్ ఆంధ్ర ) నెల్లికుదురు: ప్రతి ఒక్కరూ వనమహోత్సవంలో భాగస్వాములు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ కె. వీరస్వామి అన్నారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు చీూ యూనిట్--× మరియు యూనిట్--×× ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వనమహోత్సవంలో భాగంగా కళాశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ కె. వీరస్వామి హాజరై మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్లు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు. మొక్కలు మనకు ఆక్సిజన్ను అందించడంతో పాటు వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడంలో, భూగర్భ జలాలను పరిరక్షించడంలో, జీవవైవిధ్యాన్ని కాపాడటంలో ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న వాతావరణ కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్, అడవుల నరికివేత వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ఆయన సూచించారు. మొక్కను నాటడం మాత్రమే కాదు, అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించడం కూడా మన బాధ్యతని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చీూ ప్రోగ్రాం ఆఫీసర్లు మర్సకట్ల అనిల్ కుమార్, పెద్దూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చీూ వాలంటీర్లలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు మొక్కల సంరక్షణలో భాగస్వాములు కావాలని, తమ ఇళ్ల వద్ద, కళాశాల పరిసరాల్లో మరియు గ్రామాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం శ్రీనివాస్, కవిరాజ్, రామ్మూర్తి, బాబు, మహేందర్, యాకన్న అధ్యాపకేతర బృందం గౌరీ శంకర్, చీూ వాలంటీర్లు కార్తీక్, రాజేష్ లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీశైలంలో తీవ్ర విషాదం

**- ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఆత్మహత్య!**

**- సత్రం గదిలో ఉరివేసుకున్న దంపతులు, పిల్లలు -**

**ఆర్థిక ఇబ్బందులే కారణమా?**

శ్రీశైలం, ఆగస్టు 25: శ్రీశైల పుణ్యక్షేత్రంలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. వడ్డెర ప్రైవేట్ అన్నదాన సత్రంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.

మృతులను సత్యసాయి జిల్లా బత్తలపల్లి గ్రామానికి చెందిన కుటుంబంగా గుర్తించారు. మృతులు సుధాకర్ (36), ఆదిలక్ష్మి (50), మల్లేశ్వరి (45), శ్రీదేవి (33), మణికంఠ (15) గా పోలీసులు తెలిపారు. గత నెల 28న ఈ కుటుంబం శ్రీశైలంకు వచ్చి వడ్డెర సత్రంలోని 11వ నంబర్ గదిని అద్దెకు తీసుకుంది. అయితే గది నుంచి దుర్వాసన రావడంతో అనుమానం వచ్చిన సత్రం సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు తలుపులు తెరిచి చూడగా ఐదుగురు విగతజీవులుగా పడి ఉన్నారు. బాత్ రూమ్ లో ముగ్గురు మహిళలు, ఫ్యాన్ కు ఇద్దరు పురుషులు ఉరివేసుకున్నట్లు గుర్తించారు.

ఆర్థిక ఇబ్బందుల కారణంగానే ఈ కుటుంబం బలవన్మరణానికి పాల్పడి ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

షాబాద్, ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర): మాచనపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన షాబాద్ మండల పరిధిలో చోటుచేసుకుంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాచనపల్లి గ్రామానికి చెందిన చర్ల శివకుమార్ (22), తండ్రి నర్సింలు, డ్రైవర్గా పనిచేస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన కుల సురేష్ (20), (తండ్రి సత్తయ్య)తో కలిసి శివకుమార్కు చెందిన స్ప్లెండర్ ద్విచక్ర వాహనంపై సోమవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో మాచనపల్లి నుంచి హైతాబాద్ వైపు బయలుదేరారు. వీరు మార్గమధ్యంలోని వెల్స్పన్ కంపెనీ సమీపానికి చేరుకోగానే, హైతాబాద్ ఈ ప్రమాదంలో శివకుమార్ తలకు తీవ్ర గాయం కాగా, సురేష్కు స్వల్ప గాయాలయ్యాయి. ఎదురుగా వచ్చి ఢీకొన్న ప్యాషన్ ప్లస్ బైక్ నడుపుతున్న వ్యక్తికి కూడా గాయాలైనట్లు సమాచారం. తీవ్రంగా గాయపడిన శివకుమార్ను తొలుత షాద్నగర్లోని ఆసుపత్రికి



తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున సుమారు 2:30 గంటల సమయంలో మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు, మరో ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తి వివరాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# ఉషోదయ కాలనీలో ఘనంగా వనమహోత్సవం


**- మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించడమే లక్ష్యం**

**- పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు, కాలనీ వాసులకు అవగాహన**



గాజులరామారం, ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర): పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. గాజులరామారం సర్కిల్ పరిధిలోని ఉషోదయ కాలనీ పార్కులో మంగళవారం వనమహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీ యూబీడీ సుభద్రాదేవి, ఐఎఫ్ఎస్, గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ యు. వెంకట్ రాములు పార్కులో మొక్కలు నాటారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పవచ్చని వారు పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం అందరి బాధ్యత అని సూచించారు. వనమహోత్సవ కార్యక్రమంలో లిటిల్ స్టార్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, కాలనీ వాసులు, పారిశుద్ధ్య సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, మొక్కల ప్రాధాన్యత, వాటి సంరక్షణ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్, డీడీ రమేష్, మేనేజర్ విజయరాణి, డీఈ నిఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉషోదయ కాలనీ పార్కులో పచ్చదనాన్ని మరింత పెంచేందుకు మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరారు.

# కల్వకుర్తి ప్రజలకు అలర్ట్ - మీ ఓటు ఉందో లేదో చెక్ చేసుకోండి!




కల్వకుర్తి, ఆగస్టు 25: కల్వకుర్తి పురపాలక సంఘం పరిధిలోని ఓటర్లకు ముఖ్య గమనిక. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ 17.08.2026న విడుదలైందని కమిషనర్ తెలిపారు. ఈ జాబితాపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆగస్టు 27న ఉదయం 10.30 గంటలకు ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో వార్డు సభలు నిర్వహించనున్నారు.

ఈ వార్డు సభలలో డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను బహిరంగంగా చదివి వినిపించనున్నారు. జాబితాలో తమ ఓటు నమోదు కానివారు, నోటీసులు అందుకున్నవారు ఎలాంటి డాక్యుమెంట్లు సమర్పించాలనే పూర్తి వివరాలను ఈ సభలలోనే తెలియజేస్తారు. ఓటర్లకు ఏవైనా సందేహాలు ఉంటే అక్కడే నివృత్తి చేసుకోవచ్చు. కాబట్టి ప్రతి ఓటరు తమ ఓటు హక్కును కాపాడుకోవడానికి ఈ వార్డు సభలకు తప్పకుండా హాజరు కావాలని, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించి ఈ సభలను విజయవంతం చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

# ఘనంగా వన మహోత్సవం..

## హైతాబాద్లో మొక్కలు నాటిన నాయకులు

షాబాద్, ఆగస్టు 25 (విజన్ ఆంధ్ర) : వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా షాబాద్ మండలంలోని హైతాబాద్ గ్రామంలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, స్థానిక సర్పంచ్ కర్రోల్ల శాంతమ్మ యాదయ్యతో కలిసి జెడ్పీహెచ్ఎస్ రోడ్డులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించడంతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు వన మహోత్సవ కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైతాబాద్ గ్రామ కార్యదర్శి మహేందర్, ఉప సర్పంచ్ హిరియానాయక్, వార్డు సభ్యులు బుడిగారి సత్తయ్య, పులిగారి బుచ్చమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అత్తిలి శ్రీనివాస్ రెడ్డి, ఎండి జహంగీర్, మాజీ ఉపసర్పంచ్ టేకుల చంద్రారెడ్డి, రషీద్ పటేల్, పులిగారి కృష్ణ, శేఖర్, నరసింహ, హైదర్గూడా శ్రీనివాస్, తెరవటి ప్రవీణ్ కుమార్, చాకలి మహేష్, గౌస్ పాషా, సతీష్ పాల్గొన్నారు.